స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 22 - :: హైదరాబాద్ మంగళవారం 23 - 1 - 1962 - :: 4 పేజీలు 7 నయాపైసలు

వరంగల్‌లో ఆర్.టి.సి. డ్రయివర్లు, కండక్టర్ల సమ్మె

వరంగల్, జన 22

ఈ ఉదయం కొందరు వ్యక్తులు ఒక డ్రయివర్పైన కండక్టర్పైన దౌర్జన్యం జరిపినందుకు నిరసన సూచకంగా ఇక్కడ నేడు రోడ్ ట్రాన్స్పోర్టుశాఖ కండక్టర్లు, డ్రయివర్లు బస్సుల్ని నడపలేదు. తరువాత వీరు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు మెమోరాండం సమర్పించారు. అధికారులు తగుహామీ ఇచ్చినపిమ్మట నేటి సాయంత్రం 5 గంటలకు వీరుబస్సుల్ని నడిపారు. ఈ ప్రాంతంలో అసాంఘిక శక్తులు పెచ్చురేగి సిబ్బందిమీద దౌర్జన్యాలు జరుపడం ఎక్కువైనదట.

ప్రజల నాశీర్వదించు అర్హత తనకు లేదని ప్రధాని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జన 22: "ప్రజలను ఆశీర్వదించుటకు నాకు అర్హత ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచట అన్నారు.

భారత అంతర్జాతీయ కేంద్ర అధ్యక్షులు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ లేదు" అని యీ ఉదయం కేంద్రీ ప్రారంభోత్సవ సందర్భంగా ఆశీర్వదించుమని శ్రీ నెహ్రూను కోరగా "సామాన్యంగా నేను ఆశీర్వదించను ప్రజలను ఆశీర్వదించు అర్హత నాకుందని నేను భావించను" అని అన్నారు.

రాష్ట్ర ఎన్నికలరంగంలో మొత్తం 1790 అభ్యర్థుల ప్రవేశం



శామ్వెల్టు విద్యామంత్రులు 20వ తేదీన సాలార్జంగ్ మ్యూజియాన్ని సందర్శించారు.



యు.పి. గవర్నర్ డా॥బుర్గులరామకృష్ణారావు 19వ తేదీన ఎగ్జిబిషన్‌లోని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ స్టాలును సందర్శించినప్పటి చిత్రం.

1960లో వివిధ నేరాల తగ్గుముఖం

హైదరాబాదు, జన 22

1960సంవత్సరంలో 61 సమ్మెలు జరిగినట్టు అంతకుముందు సంవత్సరం 53 సమ్మెలుజరిగినట్టు ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు పరిపాలన గురించి 1960లో ప్రభుత్వ సమీక్ష తెలుపుతున్నది. ఈ సమ్మెలలో 14 విజయవంతమైనాయి. 27 సమ్మెలు విఫలమవగా మిగతా 20 అనిశ్చితంగా ఉండిపోయినాయి.

ఆ సంవత్సరంలో నేరాలసంఖ్య 80,798 అంతకుముందు సంవత్సరము నేరాల సంఖ్య 82,357 అయినందున 1564 నేరాలసంఖ్య తగ్గింది. ఇది 4.8 శాతం,

ప్రభుత్వానికి, ప్రజాక్షేమానికి, రక్షణకు వ్యాయానికి భంగంకలిగించే నేరాలు1959లో 1965కాగా 1960లో 1758 మాత్రం జరిగినవి. అనగా 212 నేరాలుతగ్గినవి. అంతకుముందు సంవత్సరం ఆరు దొంగనోట్లకేసులను పట్టుకున్నారు. 1960లో నాలుగు నేరాలు మాత్రం జరిగినవి.

1960లో కొట్లాటలు, న్యాయ విరుద్ధమైన సమావేశాలు 1701 జరిగాయి. 1959లో వీటిసంఖ్య 1797. 1960లో ఖూనీకేసులసంఖ్య 871. 1959లో 788. 1959లో 254) ఆత్మ హత్యలు జరుగగా 1960లో 2584 జరిగాయి. ఈఆత్మహత్యలకు వ్యాధులూ కుటుంబ కలహాలు ముఖ్యకారణాలు.

1959లో దొంగతనాల సంఖ్య 141 కాగా 1960లో 134 మాత్రమే గృహాలను పాడు చేయడంవంటి నేరాలు 1960లో 5599 కాగా 1959లో 5775 జరిగినవి. 1960లో 4208 మంది జాల నేరస్తులను అరెస్టు చేశారు. ఈ జాల నేరస్తులను ఆ నేరాలకుముఖ్య కారణాలులేమి, తగినశిక్షణ, తల్లిదండ్రుల అదుపుఅజ్ఞలు లేకపోవడం అనితేలింది.

1959తో పోల్చినపుడు బుద్ధిపూర్వకం గాను, తీవ్రమైనవిగాను చేసిన నేరాలను పట్టుకొనడంలో వరుసగా 1.6,4.8 శాతం పెరిగింది.

మద్యనిషేధ చట్టం క్రింద పట్టుకున్న కేసులు, అందులో చిక్కుకున్న నేరస్తుల సంఖ్య వరుసగా 1,95,882 - 1,92,148.

పోలీసు దళాలలో క్రమశిక్షణ పెరిగింది. ఈ దళాలనుంచి 182 మందిని బర్తరఫ్ చేశారు. ఇందులో 78 మంది నేలవు పెట్టకుండా గైరుహాజరు అయ్యారు. క్రిమినల్ కోర్టులచే శిక్షింపబడ్డ పోలీసు అధికారులు, పురుషుల సంఖ్య 1959లో 7 కాగా 1960 లో 11కు పెరిగింది. పోలీసు, మేజిస్ట్రేట్ మిలిటరీ అధికారుల మధ్య సన్నిహిత సంబంధాలు పెరిగినవి.

ఈశాఖకు 1960లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూలు, ఇతరములు రూ. 6,40,86,800 అని తెల్లించాయి. ఇందులో కేంద్ర, రాష్ట్ర రెవెన్యూలు రూ. 6,23,18,076 లను మిగతా రూ. 17,68,224 లు ఇతరములు తెల్లించాయి.

—

పంజగుట్టలో దొంగతనం

రు. 4,500 విలువగల వస్తువులు, డబ్బు చోరి

హైదరాబాదు, జన 22

సివిల్ కోర్టు అసిస్టెంటుజడ్జి శ్రీనివాసరెడ్డి ఇంటిలో గతరాత్రి దొంగలు ప్రవేశించి రు. 4500 విలువచేయు వస్తువులు, డబ్బు తస్కరించారు రెడ్డిగారు పంజగుట్టలోని తమ యింటికి తాళం వేసి భార్యతో పారిశ్రామిక ప్రదర్శనకు వెళ్ళారట. ప్రదర్శననుండి 8 గంటలకల్లా యింటికి చేరారు. అలోగానే యెవరోదొంగలు యింటి తాళాముకు విరగగొట్టి 8,4 పెట్టెలనుఎత్తుక వెళ్ళారు.

సోమాజీగూడలో గూడ ఈ మధ్య యిట్టిదొంగతనాలు రెండు జరిగినవి. ఒక దొంగలముఠా యీ దొంగతనాలకు కారణమని పోలీసు భావించుచున్నది.

—

నేపాల్‌లో కుమారి యామినీ కృష్ణమూర్తి నృత్య ప్రదర్శనం

న్యూఢిల్లీ, జన 22

ఖాట్మాండులో భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంక్రింద జరిగే భారత రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనేందుకు సుప్రసిద్ధ నర్తకి, కుమారి యామినీ కృష్ణమూర్తిని భారత ప్రభుత్వంపంపుతోంది. ఆమెతన నర్తకబృందముతో సహా యీ నెల 24 వ తేదీన ఖాట్మాండుకు బయలు దేరుతున్నది.

నేపాల్ అల్లర్లకు మూలకారణం

ఇండియాలో శరణాగతిపొందిన నేపాలీయులేనని నేపాల్ ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22

నేపాల్‌లో జరుగుతున్న అల్లర్లకు మూలం ఇండియా శరణాగతి పొంది తలదాచుకున్న నేపాలీయులేనని నేపాల్ ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. కె. షా నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

గత సంవత్సరం మహేంద్రరాజు అధికారం హస్తగతం చేసుకున్న తరువాత ఇండియాకు పారిపోయి వచ్చిన నేపాల్ వారే యీ అగడాలకు కారణమని అల్లర్లలో పట్టుబడినవారు వ్యాయస్థానాలలో చెప్పిన అంశాలాధారంగా తాను పేర్కొంటున్నానని షా అన్నారు. అయితే భారత ప్రభుత్వానికిగాని భారతీయులకుగాని వీటితో సంబంధమేమీ లేదన్నారు.

నేపాల్ రాజు భారత పర్యటన కెప్పుడైనా రాగలరాఅన్న ప్రశ్న కాయన వచ్చే నెలలోనే ఆయన వచ్చినా అశ్చర్యమేమీ ఉండదని శ్రీ షా తెలిపారు. నేపాల్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు మహేంద్రరాజు తేదీ ఏమీ నిర్ణయించలేదన్నారు. నేపాల్‌లో మాత్రం ప్రజలు మహేంద్రరాజు పాలన పట్ల ఎట్టి అసంతృప్తినీ చూపడంలేదని షా అన్నారు.

ఖాట్మండు- లాసారోడ్ నిర్మాణాన్ని చైనా చేపట్టడమంటే కలింపాంగ్ మార్గం వాడుకలోకి వచ్చిన తరువాత మూలబడిన మధ్యాశియా- నేపాల్ మార్గాన్ని పునరుద్ధరించడం తప్ప వేరు కాదని కూడా షా అన్నాడు. ఈ పునరుద్ధరణకు 60కోట్లు ఖర్చవుతుంది ఈ రోడ్డు నిర్మాణానికి వాణిజ్య ప్రాధాన్యం తప్ప రక్షణ ప్రమేయంలేదనినేపాల్ భావిస్తున్నట్లు ఒక ప్రశ్న కాయన జవాబిచ్చారు.

నేపాల్ లో జానకపూర్ అను నగరానికి నేడు నేపాల్ రాజు పోవలసి ఉంది. ఆయనకు అక్కడ పౌరసన్మానం జరుపడానికి నిర్మించిన వేదికను జనవరి 19న ప్రేల్చివేసినట్లు నిషేధించబడిన నేపాలీ కాంగ్రెసు మొహత్తరీ జిల్లా యూనిట్ కార్యదర్శి ద్వారా తెలిసింది.

—

లిస్బన్‌నుండి ఢిల్లీకి పత్రం

తమడిటెన్యూల్ని తీసుకపోవడానికి పోర్చుగల్ అంగీకారం

న్యూఢిల్లీ, జన 22

గోవా, దయ్యూ, డామన్‌లలో పర్యటనంఉన్న పోర్చుగీసువారిని తమ దేశానికి రప్పించుకోడానికి సిద్ధాంతరీత్యా పోర్చుగీసు ప్రభుత్వం అంగీకరించినట్లు భారతవిదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే పోర్చుగీసు డిటెన్యూల్ని ఎలా పోర్చుగల్ చేర్చాలన్నది ఇంకా తేల్చవలసేఉంటట.

పోర్చుగల్ నుండి యు.ఏ.ఆర్. ద్వారా ఒక పత్రం శనివారంనాడు అందగా దానికి నిన్న భారతప్రభుత్వం జవాబు పంపింది.

—

ముస్లిం వఖ్ఫ్ బోర్డు అధ్యక్షులు

బోర్డు కోరికపై రాజీనామా ఉపసంహరణ

హైదరాబాద్, జన 22

ముస్లిం వఖ్ఫ్ బోర్డు అధ్యక్షులు డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ బోర్డు కోరికను మన్నించి తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు- ఈ మధ్య డా॥ లతీఫ్ అధ్యక్ష పదవికి రాజీనామా యివ్వగా ముస్లిములు చాలామంది విచారం వెలిబుచ్చిన విషయం పాఠకులకు విదితమే- వఖ్ఫ్ బోర్డు నిన్న సమావేశమై డా॥లతీఫ్ రాజీనామాను ఉపసంహరించుకోవాల్సిందిగా అభ్యర్థిస్తూ తీర్మానించింది.

హసన్‌పర్తినియోజకవర్గ కాంగ్రెసు ఎన్నికల కార్యాలయం

శ్రీ రామానంద తీర్థచే ప్రారంభోత్సవం

వరంగల్, జన 22

పూర్వ హైద్రాబాదు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామానంద తీర్థ ఎం- పి- యీనెల 18 న హసన్‌పర్తిలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

హసన్‌పర్తి నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కాకుమాను కనక రత్నమ్మ ఎం- ఎల్- ఏ- కాంగ్రెసు అభ్యర్థినిగా పోటీ చేస్తున్నది- శ్రీ స్వామీ రామానందతీర్థ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ యీ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికయ్యేటట్లు కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మానుకోట లోకసభ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ మధుసూదనరావు, శ్రీమతి కనక రత్నమ్మ సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రితో ఎన్.జి.ఓల సంఘ అధ్యక్షుని చర్చలు

హైదరాబాద్, జన 22

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నిన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కర్నూలులోకలిసి జనరల్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వానికి ఏమాత్రం ఇబ్బంది కలుగరాదని భావిస్తూ తాము తమ డిమాండ్లన్నింటినీ తగ్గించుకున్న పరిస్థితిని విపులపరిచారు. సిబ్బంది ఈ సమయంలో నిరాశకు గురికాకుండా జాయింట్ స్టాఫ్ కౌన్సిలులో ప్రతిపాదింపబడిన కనీసడిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. ముఖ్యమంత్రి ఈ విషయములో చేయగలసాయం చేయగలరనే అభిప్రాయాన్ని శ్రీ శ్రీరాములు తాను ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం వెల్లడించారు.

ముఖ్యమంత్రితో శ్రీ శ్రీరాములు చర్చలదృష్ట్యా సిబ్బంది 27 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశ నిర్ణయాలకై ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది.

టాంగనీకా ప్రధాని నైరేరే రాజీనామా

దారుస్సలాం, జన 22

టాంగనీకా ప్రధాని జూలియస్ నైరేరే నేడుతన ప్రధాని పదవికి రాజీనామా ఇచ్చాడు. ఇందుకు హేతువులు మాత్రం తెలియరాలేదు. ఆయన స్థానే ప్రధానిగా పోర్టుపోలియోలేని మంత్రిగాఉన్న రషీద్ కవావా నియమింపబడినాడు.

బ్రిటిష్ పాలననుండి టాంగనీకా స్వాతంత్ర్యం పొంది 7 వారాలు మాత్రమేఅయింది. స్వతంత్రటాంగనీకా తొలిప్రధాని అయిన జూలియస్ నయిరేరే ఆఫ్రికా మితవాద నాయకులలో ప్రముఖుడు కూడా.

టాంగనీకా స్వాతంత్ర్యంపొందే ముందుకూడా నైరేరే ముఖ్యమంత్రి పదవిలో వుండేవాడు- ఆయన టాంగనీకా ఆఫ్రికన్ జాతీయ యూనియన్ అధ్యక్షుడు. యూనియన్‌లోగాని మంత్రివర్గంలోగాని విభేదాలవల్ల తాను రాజీనామా చేయడంలేదని చాలాకాలంక్రితమే తాను రాజీనామాచేయదలిచినా టీవలి స్వాతంత్ర్య సాధన, కొత్తయేర్పాట్లు అందుకు అవకాశం ఇవ్వలేదని నైరేరే అన్నాడు- కొత్త ప్రధాని రషీద్ పాతమంత్రి వర్గానికి కొద్దిమార్పులతో కొత్తమంత్రివర్గాన్ని యేర్పరచాడు.

—

ఆంధ్రయువతీమండలి నూతనకార్యవర్గం

అధ్యక్షురాలుగా రాణిసరళాదేవి ఎన్నిక

హైదరాబాద్, జన 22

ఆంధ్ర యువతీమండలి అధ్యక్షురాలుగా శ్రీమతి రాణి కె సరళా దేవి, ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి కాసు రాఘవమ్మ, శ్రీమతి దామోదరము కృష్ణవేణి, కార్యదర్శినిగా శ్రీ మతి ఎ. శ్యామలాదేవి ఎన్నికయ్యారు.

యువతీమండలి సర్వసభ్య సమావేశం యీ నెల 20 న జరిగి 62 - 63 బడ్జెటు ఆమోదింపబడింది. తరువాత జరిగిన ఎన్నికలలో యీదిగువనూతన కార్యవర్గం ఎన్నుకోబడింది:

పి. యామినీదేవి (కోశాధ్యక్షురాలు), ఆవుల జయప్రదాదేవి (సంయుక్త కార్యదర్శిని), సత్తిరాజు రాజ్యలక్ష్మి, శేషువిశిల్, ఐ. శ్యామలాదేవి, దావులూరి రాజ్యలక్ష్మీకృష్ణ, ఎం. శకుంతలా టాగూర్, భాగ్యనగర్ లక్ష్మి, ఇ. హేమలతారెడ్డి, సుశీలా కె.ఎన్. రావు, వై. సీతాకుమారి (సభ్యురాండ్రు), ట్రస్టు బోర్డు సభ్యులుగానియమింపబడినవారు: డా॥ బి. రామకృష్ణరావు, బి అనంతలక్ష్మీదేవి, సీతాకుమారి, ఐ. శ్యామలాదేవి, కాసుబ్రహ్మానందరెడ్డి, రాణి కె. సరళాదేవి, ఎ. శ్యామలాదేవి.

కడియంలో రాష్ట్రీమత్స్య పరిశ్రమక్షేత్ర ప్రారంభోత్సవం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిశాఖ అడిషనల్ కమీషనర్‌చే

రాజమండ్రి, జనవరి 22

ఇక్కడికి 10 మైళ్ళ దూరములో వున్న కడియంలో నెలకొల్పబడ్డ రాష్ట్రీ మత్స పరిశ్రమ క్షేత్రాన్ని రాష్ట్రీ అభివృద్ధి శాఖ అదనపు కమీషనర్ శ్రీ సి. నరసింహం గత శుక్రవారం నాడు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోటరామస్వామి అధ్యక్షతవహించారు. రాష్ట్రీ మత్స్యశాఖాధికారి శ్రీ జి వి ఎస్ మణి సభికులకు స్వాగతముచెబుతూ కడియంలో నెలకొల్పబడిన యీ కేంద్రం కొరకు రాష్ట్రీ ప్రభుత్వం 1961 ఫిబ్రవరిలో నీటితో నిండివున్న 1.81 యకరాల భూమిని స్వాధీనం చేసుకొని మత్స్య శాఖపరం చేసిందన్నారు. ఒక లక్షచేపలను పరిసర పంచాయతులకు పల్లెకారులకు యీ కేంద్రం ద్వారా పంపిణీ చేయటం జరిగిందని యీయేర్పాటువల్ల రెండువేల నాలుగువందల రూపాయల ఆదాయం వచ్చిందని ఈ సంవత్సరంలోమరో 15 వందలరూపాయల ఆదాయంవచ్చే సూచనలున్నాయని ఆయన తెలియచేశారు.

ఈ జిల్లాలోని కాకినాడలో 84 వేల రూపాయల కర్చుతో మత్స్యపారిశ్రామిక కేంద్రాన్ని, కాకినాడలో రూ. 1,02,400 లు వెచ్చించి మరో కేంద్రాన్ని యేర్పాటు చేయుటకు కృషి జరుగుచున్నదని మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీమతి వెల్లడించారు. శ్రీ రామస్వామి తమ అధ్యక్ష ప్రసంగంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయుటకై చిన్ననీటి వనరుల ఉపయోగపడే చెరువులపై పూర్తిగా అజమాయిషీ చేసే హక్కులను, అధికారాలను పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు సంక్రమింపచేయవలసిందని విజ్ఞప్తిచేశారు. యీవిధంగా చేయటంవల్ల పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు వచ్చే ఆదాయము నాలుగురెట్లు పెరగడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్రీ అభివృద్ధి శాఖ అడిషనల్ కమీషనర్ శ్రీ సి. నరసింహం కేంద్రాన్ని ప్రారంభిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోని మొదటమూడేండ్లలో 58 వేల మైనర్ యిరిగేషన్ టాంకులకు మరమ్మతులు చేయించుటకు రాష్ట్రీ ప్రభుత్వము నిశ్చయించిందన్నారు.

—

ఆబిడ్స్‌లో ఆత్మ హత్య

హైదరాబాద్, జన 22

ఆబిడ్ సర్కిల్ సమీపాన గల భగవాన్‌దాస్ కాంపౌండులోని ఒక గుడిసెలో నివసిస్తున్న మహ్మద్ ఖానీంఅను 80 సంవత్సరాలముదుసలి నేటిమధ్యాహ్నం ఉరిపోసుకొని చనిపోయాడు.

ఆతనికి ఇరువురుకుమారులున్నారు. ఖాసిం చాలకాలంగా వ్యాధిపీడితుడై ఉన్నందున ఇక నిరాశతో యీ ఆత్మ హత్యకు తలపడినట్లు భావించబడుతున్నది.

—

కెన్నడీ సోదరునికి రష్యా ఆహ్వానం

వాషింగ్‌టన్, జనవరి 22

అమెరికా అధ్యక్షుడు కెన్నడీసోదరుడు యు. ఎస్. అటార్నీ జనరల్ రాబర్టుకెన్నడీకి తమ దేశాన్ని సందర్శించవలసినదిగా సోవియట్ రష్యా ఆహ్వానాన్నిపంపింది. వచ్చేనెలరాబర్టు కెన్నడీ ఆసియా యూరోపు మధ్య పాశ్చాత్యదేశాల పర్యటించ నున్నారు.

సోవియట్‌రష్యా పంపిన ఈ ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ కెన్నడీ రాబర్టు కెన్నడీ యు. ఎస్. సెక్రెటరీ ఆఫ్ స్టేటు డీన్‌రస్క్ పరిశీలిస్తున్నారు.

హైకోర్టు, మెడికల్‌లలో ఇద్దరి నామినేషన్‌ల త్రోసివేత

బహుశా 350 మంది ఉప సంహరించుకొనే అవకాశం

కృష్ణమీనన్, పాటిల్‌ల అభ్యర్థి పత్రాల పరిశీలన వాయిదా

హైదరాబాద్, జన 22

రాష్ట్ర శాసనసభకుగల 300 స్థానాలకు మొత్తం 1587 అభ్యర్థి పత్రాలు, 49 లోకసభ స్థానాలకు 203 అభ్యర్థిపత్రాలు దాఖలయినట్లు రాష్ట్ర మంతటి నుండి నేడు రాజధానికి చేరిన సమాచారాన్నిబట్టి తెలిసింది. నేడు అన్నినియోజకవర్గాలలోనూ నామినేషన్‌ల పరిశీలన పూర్తిఅయింది. వయస్సు సరిపోనందున, లేదా ప్రభుత్వంనుండి ఆదాయం పొందుతున్నందున చాలాకొద్దిచోట్ల కొందరుఅభ్యర్థుల నామినేషన్‌లు మినహా మిగిలినవన్నీ పరిశీలనలో నిలిచినట్లే తెలుస్తున్నది. ఉపసంహరణలకుగడువు 25వ తేదీ కాబట్టి అప్పటికి కనీసం 350 మందిఅయినా రంగంనుండి తొలుగుతారని ఊహించబడుతున్నది.

వివిధనియోజకవర్గాలలో నామినేషన్‌ల పరిశీలన వివరాలు యింకా అందలేదు.

మేడ్చెల్ లో

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పోటీ చేస్తున్న మేడ్చెల్ నియోజకవర్గంలో ఆయనతో పోటీకి నిలిచిన స్వతంత్రుడు శ్రీ మల్లారెడ్డి నామినేషన్ పత్రం రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ నరసారెడ్డి త్రోసివేశారు. శ్రీ మల్లారెడ్డి ప్రభుత్వ కంట్రాక్టరుగా ఉన్నందున అనర్హత ప్రకటింపబడింది- కాగా ఈ నియోజకవర్గంలో శ్రీయుతులు కె. వి. రంగారెడ్డి, బొజ్జం నరసిమ్లు, సి. సంజీవరెడ్డి, వందేమాతరం రామచంద్రరావు పోటీకి నిలిచి ఉన్నారు.

సిద్దిపేట నుండి 8 గురు, దొమ్మాటనుండి 5 గురిపోటి

మెదక్ జిల్లా సిద్దిపేట శాసన సభ నియోజకవర్గానికి శ్రీయుతులు పి. వి. రాజేశ్వరరావు, (కాం) ఎ. గురువారెడ్డి (కమ్యూ), పోమేశ్వరరావు [స్వ] నామినేషన్ పత్రాలనుదాఖల్ చేశారు.

దొమ్మాట నియోజక వర్గానికి శ్రీయుతులు ఖాజా మొయినొద్దీన్ (కాం) ఎం. కె. మొయినొద్దీన్ (కమ్యూ), రామచంద్రయ్య, మాణిక్యరెడ్డి, ఉప్పల విశ్వనాథము (ఇండి) నామినేషన్ పత్రాలనుదాఖల్ చేశారు.

పై రెండు నియోజక వర్గాలలో స్క్రూటినీ గూడ జరిగింది.

హైదరాబాదు నగరం

హైదరాబాద్ నగరంనుండి గల 9 అసెంబ్లీ, ఒక పార్లమెంటు నియోజకవర్గాలలో దాఖలైన నామినేషన్లలో ఒక్కటితప్ప అన్నిసక్రమంగా ఉన్నట్లు ప్రకటింపబడింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి 25 సంవత్సరాల వయస్సుండాలి. కాని అవయస్సులేనందున హైకోర్టు సీటుకు నామినేషన్ వేసిన రిపబ్లికన్ శ్రీ ఎం- రామస్వామి అనర్హుడుగా ప్రకటింపబడ్డాడు.

విజయవాడ ప్రాంతం

విజయవాడ ఉత్తర దక్షిణ నియోజకవర్గాలనుండి, నందిగామ, మయిలవరం, జగ్గయ్యపేట నియోజక వర్గాలనుండి దాఖలయిన అభ్యర్థిపత్రాలన్నీ సరిగానే ఉన్నట్లు ఆర్. డి. ఓ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ (రిటర్నింగ్ అధికారులు) ప్రకటించినట్లు విజయవాడనుండి వర్తమానంఅందింది.

ఉపసంహరణలకు గడువు 25 వ తేదీ నాటితో ఎన్నికల రంగములో స్థిరంగా నిలిచేవారు తేలడంతో రిపబ్లిక్ డే నాటినుండి ఎన్నికలసంరంభంఝుంఝుమ్మంది. 25వ తేదీన 3 గంటల్లోగా వ్రాతపూర్వకంగా ఉపసంహరణలు జరగాలి. ఆ తరువాత ఉపసంహరించుకోదలుచుకున్నవ్యక్తికి వీలు ఉండదు. ఉపసంహరణకు పత్రం వ్రాసియిచ్చి ఆ తరువాత ఆ పత్రాన్ని ఉపసంహరించుకొనే వీలుకూడా వుండదు.

ఈ ఎన్నికల్లో మొత్తం అన్నిసీట్లకు పోటీ చేస్తున్న కాంగ్రెసు తరువునతిరిగి పోటీకి నిలిచిన ప్రస్తుత ఎం. ఎల్. ఏ లు 147 గురు వున్నారు. మొత్తము 16 మంది మహిళల్ని కాంగ్రెసు ఎన్నికలకు నిలిపిందని, వీరిలో ప్రస్తుతం ఎం. ఎల్. ఏ.లు 9 మంది ఉన్నారు. 168 స్థానాలకు పోటీచేస్తున్న కమ్యూనిస్టు పార్టీలో తిరిగి పోటీకినిలుస్తున్న ఎం- ఎల్ -ఏ-లు 28 గురున్నారు. స్వతంత్ర పార్టీ, 90 మందిని నిలిపింది.

నెహ్రూ నియోజక వర్గంలో

ప్రధాని శ్రీ నెహ్రూ సొంత నియోజక వర్గం పూన్‌పూర్‌లో మొత్తం7 నామినేషన్లు సరిగాఉన్నట్లు ప్రకటింపబడింది. కాగా పోటీచేస్తున్నవారు: శ్రీ (నెహ్రూ), (కాం), డా॥ లోహియా (సోషలిస్టు), రంజిత్ రాం (పి. ఎస్. పి), రామ్ నారాయణ (రామరాజ్య పరిషత్తు), ఇందుదేవ్ (స్వ), హరిశంకర రాయ్ (స్వ), రూప్ నారాధనింగ్ (సోషలిస్టు-డమ్మీ:-)

మీనన్, పాటిల్ పత్రాల పరిశీలన వాయిదా

బొంబాయి ఉత్తర, దక్షిణ నియోజక వర్గాలనుండి పోటీచేస్తున్న కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, కేంద్ర హోం మంత్రి శ్రీపాటిల్ అభ్యర్థి పత్రాల పరిశీలన రేపటికి, ఎల్లుండికి వాయిదాపడింది. తమనామి

(చివరి పేజి చూడుడు)

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

నేడు ప్రవేశములోనికి స్త్రీలకు మాత్రమే ప్రవేశముకలదు.

ఎగ్జిబిషన్‌కు వచ్చేముందు తమ పిల్లల జేబులలో పేరు, పూర్తి అడ్రసుగల చిట్టీ వుంచవలెనని కోరనైనది. (Ex 62—81)

సిమ్లాలో హిమపాతం

రోడ్డుట్రాఫిక్‌కు, టెలికమ్యూనికేషన్‌లకు అంతరాయం

సిమ్లా, జన 22

సిమ్లాలో నిరంతరం అధికముగా మంచుకురుస్తున్నందువలన రోడ్డురాకపోకలకే కాక టెలికమ్యూనికేషన్‌లకు గూడా అంతరాయం ఏర్పడింది. నిన్న సిమ్లాలోను చాని పరిసరాలలోను రెండునుండి మూడుఅంగుళాల మందం మంచుపడింది. ఇక్కడి ఎత్తయిన కొండజాతులపై నాల్గుఅడుగుల మందం మంచుపడింది. ఒకగంటసేపు మంచుతుఫాను సిమ్లాపై వీచింది. ఘనీభవనస్థాయికన్నా వాల్గు డిగ్రీలు ఉష్ణోగ్రత తగ్గిపోయింది. —...

భావసమైక్యతకు రచయితలు దోహదం చేయాలి

మహారాష్ట్ర గవర్నర్ అభిభాషణ

వాగపూర్ జన 22

భావసమైక్యతను సాధించడానికి దోహదకారిగా మనదేశ చరిత్రను పునర్ రచించవలసిన అవసరం కలదని మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ ఇక్కడ అభిప్రాయపడినారు. దేశ సమైక్యతకు సంఘటితత్వానికి రచయితలు విశేషంగా తోడ్పడవచ్చని ఇందుకు సాహిత్యం ప్రధాన పాత్రధారి అన్నారు.

జాతీయ సమైక్యత- సాహితీపరుల బాధ్యతలు అన్న అంశంపై జరిగిన గోష్ఠికి అధ్యక్షతవహిస్తూ శ్రీ ప్రకాశ పైవిధంగా తెలిపారు. దేశ సాంస్కృతిక చారిత్రిక విలువల పెంచి పోషించవలసియున్నదని అన్నారు. ——

ఉమైమ్ ప్రాజెక్టువద్ద ప్రేలుడు

ఐదుగురు కార్మికుల మృతి, పన్నెండుమందికి గాయాలు

షిల్లాంగ్, జన 22

ఉమైమ్ హైడల్ ప్రాజెక్టు వద్ద గతపాయత్రం జరిగిన ప్రేలుడులో ఐదుగురు కార్మికులు చనిపోయారు. మరో పన్నెండుమందికి గాయాలు తగిలినవి.

ప్రేలుడుతుగల కారణాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. —...

జగిత్యాలలో చేనేత సప్తాహం

జగిత్యాల, జనవరి 22

జగిత్యాల చేనేత సహకార సంఘం భవనములో తొమ్మిదవ అఖిల భారత చేనేతవారోత్సవమునకు స్థానిక రిజిస్ట్రార్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ మహ్మద్ మొహియొద్దీన్ యీనెల 7వ తేదీన ప్రారంభోత్సవము చేసినారు. సమావేశమునకు పార్లమెంటు సభ్యులు శ్రీయుం. శ్రీ రంగారావు అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవములో పురప్రముఖులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు 200 మందివరకు హాజరయినారు. సంఘ మేనేజర్ శ్రీ వనమాల లక్ష్మణ్ స్వాగతోపన్యాసము చేస్తూ చేనేత సప్తాహం ఉద్దేశము, ప్రభుత్వము చేనేత పరిశ్రమాభివృద్ధికయి అమలు పరుస్తున్న ప్రణాళికల వివరీకరించుతూ ప్రభుత్వ సహాయమున్న నేడు చేనేత కార్మికుల ఆదరాభిమానములు ఎక్కువ అవసరమన్నారు. రిజిస్ట్రార్ డివిజనల్ ఆఫీసర్ గారు ప్రారంభోత్సవముచేస్తూ చేనేతపరిశ్రమ భారతదేశములో ప్రధాన పరిశ్రమగా ప్రసిద్ధి కెక్కినది. యిట్టి పరిశ్రమను కాపాడుట ప్రతి భారతీయుని కర్తవ్యమన్నారు. తర్వాత శాసన సభ్యులు శ్రీ డి. హన్మంతరావు ఉపన్యసించుతూ పూర్తిగా మిల్లుగుడ్డలు వాడేవారు కొంత చేనేత గుడ్డకూడా వాడటానికి అలవాటుపడాలని అందుకు ఈ వారోత్సవములో కొన్ని గుడ్డలు ఖరీదుచేసి చేనేత పరిశ్రమకు తోడ్పడాలని కోరినారు.

శ్రీ కానుము శివరాజ గుప్తగారు చేనేతబట్టలు వాడుటమువలన తోటి చేనేతకార్మికులకు తోడ్పడినవాండ్లము కాగలమన్నారు.

తర్వాత శ్రీ యం. శ్రీ రంగారావు ఎం. పి. అధ్యక్షోపన్యాసమిస్తూ కేంద్రప్రభుత్వము ఈవాడుభారతీయ పరిశ్రమల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలవివరించుతూ చేనేత సహకార సంఘాలు కేవలము ప్రభుత్వ ఆర్థిక సహాయముపై ఆధారపడి వుండగూడదని స్వయంశక్తిపైనడుచునట్లుచూసుకోవాలని కోరినారు.

సంఘాధ్యక్షులు శ్రీ కాలె వీరేశం కృతజ్ఞతలు తెలిపారు. ——

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, జనవరి 22

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకాలోని అచ్యుత పురత్రియం పంచాయతీ అధ్యక్షులుఅయిన శ్రీ కలిదిండి సర్వేశ్వర రామచంద్రరాజుపై 1962 జనవరి30వ తేదీనుంచిపంచాయతీ అధ్యక్షపదవినుంచితొలగించటానికి పంచాయతీరాజ్య కమీషనర్ ఆదేశించారు.

ప్లవ సం॥ పుష్య బ॥ తదియ తె 6.49 మఖ రా 12.54 ప వ 11-24 మొ: 1-1[illegible] వరకు (శాలివాహన శకము: 3-11-1883) 23-1-1962 మంగళ వారము

"క్రమయుక్తిని శబ్ద స్పర్శములును రూప రసగంధసద్భావములుం దమ గుణములు గా నాకాశము మొదలగు భూతములు ప్రకాశిస్తి వహించున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

23 జనవరి 1962

మంగళ వారము

విద్యార్థుల సమ్మెలు- దౌర్జన్యము

—(o)—

ఈమధ్య ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతి విశ్వవిద్యాలయ ప్రాంతములోని విద్యార్థులు సమ్మెగా వించిన సంగతి పత్రికా పాఠకు లందరికిని తెలిసియే యున్నది. ఈ సమ్మెలలో కొన్ని ప్రదేశాలయందు దౌర్జన్యయుతమైన విధానాలు అనుసరింపబడినట్లు పత్రికలలోని వార్తలు తెలిపినవి. ఈ వార్తలు విద్యావిషయాలలో ఆసక్తిగల వారందరికి ఆవేదన కలిగించిన వని నిస్సందేహముగా చెప్పవచ్చును. ప్రస్తుతము యిందులోని వేడి కొంత చల్లారినది కావున యీ విషయమై జాగ్రత్తగా ఆలోచించవలసిన అవశ్యకత కలదు.

సమ్మెలు కార్మిక రంగము నుండి విద్యారంగానికి గూడ యీ మధ్య దిగుమతి యగుచున్నవి. అనేక అభివృద్ధి ప్రణాళికలను అమలుచేయుటలో నిమగ్నమైయున్న మన దేశమున కార్మిక రంగములోగూడ చీటికి మాటికి, ప్రతి చిన్న విషయమును పురస్కరించుకొని కార్మికులు సమ్మెలు గావించుట యెంత మాత్రము అభిలషణీయమైన పరిస్థితి గాదు. అటువంటి పరిస్థితిలో విద్యార్థులు తమ పాఠ్య ప్రణాళికలకు, పరీక్షలకు మరియు యితర విద్యావిషయాలకు సంబంధించిన సమస్యలమీద ఆందోళనలను లేవదీసి, సమ్మెలు కొనసాగించి, దౌర్జన్యయుతమైన విధానాలతో ఒత్తిడిదెచ్చి తమ నిర్ణయాలను విద్యాసంస్థలు ఆమోదించునట్లు చేయుట అనేక హానికరమైన పరిణామాలకు దారితీయగలదు. ఈ సత్యమును దేశములోని విద్యార్థులందరును గమనించవలసి యుండును.

కొంత కాలము నుండి మన దేశములో విద్యార్థి ఉద్యమరంగములో ఆందోళనలు, దౌర్జన్యయుతమైన విధానాల అనుసరణలు గోచరించుచున్నవి. ఈ విధానాలకు శీఘ్రమే స్వస్తి చెప్పవలసియుండును. విద్యార్థులు తమ సమస్యలను గూర్చి స్వేచ్ఛగా ఆలోచించవచ్చును; తమఅభిప్రాయాలను విశ్వవిద్యాలయాధికారుల యెదుట నుంచవచ్చును; తమ కోరికలు నెరవేరవలెనని విద్యాధికారులను కోరవచ్చును. కాని తుది నిర్ణయముచేయు బాధ్యతను సర్వదా విశ్వ విద్యాలయాధికారులకే వదలిపెట్ట వలసియుండును. అందుకు బదులుగా శాసనమును చేతులలోనికి తీసికొని, పాలనాత్మకమైన విధానాలను అవలంబించుటకు వెనుకాడక, విద్యా సంస్థలమీద, విశ్వ విద్యాలయాలమీద సమ్మెల ద్వారా ఒత్తిడి దెచ్చు ప్రయత్నములు యెంతమాత్రము సమర్థనీయము కాజాలవు. భావిభారత నాయకులు కావలసిన విద్యార్థులు తమ హక్కులతోపాటు బాధ్యతలనుగూడ గమనించవలసి యుండును.

ఈ సమ్మెల సందర్భమున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపఖాన చేయబడిన ఒక ప్రకటనలో ఉన్నత విద్యాభ్యాసముగావించు విశ్వవిద్యాలయ విద్యార్థులు క్రమశిక్షణను పాటించి, శాసనమును గౌరవించి, చదువురాని, ప్రపంచ జ్ఞానములేని యితర పౌరులకు మార్గదర్శకులు కావలెనని ఉద్ఘాటించబడినది. ఈ ఉద్ఘాటన సర్వవిధాలా సమంజసమైనది. కొన్ని సంవత్సరాలలోనే వివిధ వృత్తులలో ప్రవేశించి జాతీయ బాధ్యతలను నిర్వహించవలసిన విశ్వవిద్యాలయ విద్యార్థుల ప్రవర్తన యితర రంగాలలోని వ్యక్తులకు మార్గదర్శకము కావలని యుండును, ఈ సత్యమును ఉన్నత విద్యాభ్యాసము గావించు యువ నాయకులైన విద్యార్థులు గుర్తించవలసి యుండును. క్రమశిక్షణను పాటించుట దౌర్బల్యము కాదని విద్యార్థులు గమనించవలసి యుండును. విశ్వవిద్యాలయము యువకులకు భవిష్యత్తులో పౌరబాధ్యతలను నిర్వహించుటకు కావలసిన యోగ్యతను ప్రసాదించు శిక్షణాలయమై యున్నది. అందుచేత విద్యార్థులు పవిత్రమైన తమ బాధ్యతలను, ప్రకాశవంతమైన భవిష్యత్తును గమనించి అందుకు తగినట్లుగా తమ వ్యక్తిత్వాలను రూపొందించుకొనవలసియుండును. దౌర్జన్యయుతమైన విధానాలు అన్ని రంగాలలోను అందులో ముఖ్యముగా విద్యారంగములో దేశానికి అత్యంత హానికరములని మన యువతీ యువకులు గమనించవలసి యుండును.

...—

కెన్యారాజ్యాంగ సంప్రదింపులు

లండన్ సమావేశాసికి జోమో కెన్యటా ప్రతిపాదనలు

బైరోబి, జన 22

లండన్‌లో జరుగబోయే కెన్యా రాజ్యాంగ సంప్రదింపులలో ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ కెన్యకు స్వాతంత్ర్యానికై తేదీని నిర్ణయించవలసిందిగా కోరగలదు. ఈ యూనియన్ వాయకుడు జోమో కెన్యటా ఈ విషయం తెలిపారు.

ఇక్కడ జరిగిన బ్రహ్మాండమయిన ర్యాలీలో ప్రసంగిస్తూ కెన్యాటా రాజ్యాంగ సంప్రతింపులలో తమపార్టీ చేయబోయే ప్రతిపాదనలేమిటో వివరించారు. తెగ మతం వర్గం అనే వివక్షత లేకుండా ప్రజలందరికి సమాన హక్కులు ఇచ్చేబిల్లు తయారు చేయబడుతుందని తూర్పుఆఫ్రికా ఫెడరేషన్‌లో కెన్యా స్వతంత్ర రిపబ్లిక్‌గా ఉండగలదని తెలిపారు లండన్ సంప్రదింపులలో పాల్గొనేందుకు భారతీయ న్యాయవాది బి. మల్లిక్‌ను తమసంఘమునకు సలహాదారుగా నియమించామని చెప్పారు. లండన్ సంప్రతింపులలో తమ ప్రతిపాదనలు ఈ దిగువ అంశాలపై ఉంటాయన్నారు:

1 భావప్రకటనా మత సమావేశ పత్రికా స్వాతంత్ర్యం, అకారణంగా అరెస్టు చేయుట నిరోధం. 2. మెజారిటీ పరిపాలన ఆధారంగా కెన్యాలో ప్రజాస్వామ్య పరిపాలన ఏర్పాటు, 3. కెన్యాలో యూనిటరీ ప్రభుత్వం ఉండాలి. 4, వ్యక్తి ఒక్కంటికి ఒక ఓటు ప్రాతిపదికపై పార్లమెంటు ఎన్నిక, ప్రజలచే అధ్యక్షుని ఎన్నిక, 5. స్వతంత్రమంబన న్యాయ వ్యవస్థా నిర్మాణం.

—

నెహ్రూను ఓడించడం ఆయనకే గౌరవమట

తాముచేస్తున్నపని సరైనదేనని డాక్టర్ లోహియా

కాన్పూర్, జనవరి 22

నెహ్రూను రానున్న ఎన్నికలలో ఓడించడంవల్ల దేశ రాజకీయాలలో ప్రొత్తదనం మార్పు రాగలదని తాము భావిస్తుండబట్టే ప్రధాని నెహ్రూతో పోటీ చేస్తున్నామని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా పత్రికటించాడు.

తాము నెహ్రూను ఓడించగల అవకాశాలు చాలా తక్కువగా ఉన్నా అది పూర్తిగా అసాధ్యమయిన పనికాదని నెహ్రూతో తాము ఒక వేళ ఓడించగలిగేట్టయితే అందువల్ల భారతదేశ ప్రజాస్వామ్య గౌరవం స్వయంగా నెహ్రూగౌరవం పెరుగగలదని డాక్టర్ లోహియాఅన్నారు.

స్థానిక సోషలిస్టు స్టడీ సర్కిల్‌లో ప్రసంగిస్తూ డాక్టర్ లోహియా తాము నెహ్రూను ఎందుకు పోటీ చేయాలి అని పలువురు ప్రశ్నిస్తున్నారని ఈప్రశ్న తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని తాము ఎందుకు నెహ్రూతో పోటీచేయరాదో అర్థం కావడము లేదన్నారు.

కాంగ్రెసు చెప్పేదొకటి చేసేదొకటని కాంగ్రెస్ మాటలకు చేతలకు పొంతన లేదని దీనికి తాము ప్రధాని నెహ్రూను బాధ్యులుగా చెప్పడము లేదని దీనికంతకూ కారణం కులతత్వం ఆశ్రిత పక్షపాతమని చెప్పారు వీరు. గోవాదిముక్తిని ప్రస్తావిస్తూ డాక్టర్ లోహియా ఇంత కాలంనుండి చర్య తీసుకోకపోవడంపట్ల ఎందుకు గోవాపై చర్యతీసుకోవలసి వచ్చిందో అవగాహన కావడం లేదన్నారు.

...—

1961డిసెంబర్‌లో పంచదార ఉత్పత్తి

417 వేలని సుగర్ మిల్స్ అసోసియేషన్ ప్రకటన

కలకత్తా జన 22

1961-62 సీజన్ రెండవమాసమైన 1961 డిసెంబర్‌లో పంచదార మొత్తం ఉత్పత్తి 4,17,000 మెట్రిక్ టన్నులు, గత సీజన్‌లో యిదే కాలం ఉత్పత్తి 4,46,000 మెట్రిక్‌టన్నులుఅని ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ ప్రకటించింది.

డిసెంబర్ ఉత్పత్తితో 1931 - 62 సీజన్ ఉత్పత్తి డిసెంబర్ మాసాంతానికి 1961 నవంబర్ పూర్వపు ఉత్పత్తి 56.0 0 టన్నులు కలుపుకొని మొత్తం 5.90,000 గత సీజన్ యిదే సమయం ఉత్పత్తి 7,79,000 మెట్రిక్ టన్నులు.

1961 డిసెంబర్ నెలలో ఫ్యాక్టరీల నుండి విడుదల చేయబడిన 2,09,000 మెట్రిక్ టన్నుల పంచదారలో 21,000ఎగుమతిచేయబడింది గత సీజన్ యిదే సమయములో 1.69,000 టన్నులు విడుదల కాగా 12,000 టన్నులు యెగుమతి చేయబడింది.

1961 - 62 సీజన్ మొదటి రెండు మాసాలలో 81,000 టన్నుల ఎగుమతితో కూడి మొత్తం 4,(5,000 మెట్రిక్ టన్నులు ఫ్యాక్టరీల నుండి విడుదలైంది. గత సీజన్‌లో యిదే సమయంలో 8,23,000 టన్నులు విడుదల కాగా 21,(00 ఎగుమతి జరిగింది.

1961 డిసెంబర్ 31 వరకు ఫ్యాక్టరీలలో పంచదార స్టాకు 13.8.,000 మెట్రిక్ టన్నులు గత సీజన్ యిదే తేదీ స్టాకు 10,07,000 టన్నులు.

—

అమెరికానుంచి కందెనతైలాల దిగుమతి

న్యూఢిల్లీ, జనవరి 22

అభివృద్ధి ఋణ నిధినుంచి లభించనున్న ధనంతో అమెరికానుంచి అనుమతించే రకాల కందెన తైలాల దిగుమతి లైసెన్సులకొరకయి పెట్టుకొనే దరఖాస్తులను న్యూఢిల్లీలోని దిగుమతులు, ఎగుమతుల చీఫ్‌కంట్రోలర్ పరిశీలిస్తారని ఇక్కడ జారీ అయిన దిగుమతి వాణిజ్యపు కంట్రోలు ప్రకటనలో తెలియచేశారు.

ప్రస్తుత లైసెన్సింగు కాలములో రంగంలోని వ్యాపారులు అత్యధికముగా దిగుమతిచేసుకున్న ఏడాది మొత్తములో 50 శాతం మేరకు లైసెన్సులు మంజూరుచేస్తారనీ, ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నోటీసుయొక్క అనుబంధంలో ఈలైసెన్సుల మంజూరు వర్తించే షరతులు నిబంధనలు తెలియచేయబడినాయి. ఇందునిమిత్తమై దరఖాస్తులు పంపుకొనేగడువు తేది 1962ఫిబ్రవరి12.

రాజకీయ వ్యవస్థలపై మద్రాసులో సెమినార్

శ్రీ వి. టి. కృష్ణమాచారిచే ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 22

నేటి ప్రపంచంలో పనిచేస్తున్న విప్లవ శక్తులకు అనుకూలముగా అమెరికా, ఇండియా దేశాలు తమ తమ ప్రజాస్వామిక రాజ్యాంగాలను అనువర్తింపచేసుకొనగలవని ప్లానింగ్ కమిషన్ మాజీ వైస్ చైర్మన్ డాక్టరు వి. టి. కృష్ణమాచారి ఇక్కడ అన్నారు

మద్రాసు యూనివర్సిటీ సెంటనరీ భవనాలలో, రాజకీయ వ్యవస్థలు, విద్య భాషాలు అనే అంశాలమీద సెమినార్ కుఆయన ప్రారంభించారు. ఈసెమినార్‌ని అమెరికా సమాచార కార్యాలయం నిర్వహిస్తున్నది ఈ సెమినార్‌లో రాజకీయ శాస్త్రాచార్యులు, ప్రజానాయకులు, ఆంధ్రప్రదేశ్ మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ జర్నలిస్టులు పాల్గొంటున్నారు.

ప్రఖ్యాత అమెరికన్ గ్రంథకర్త అమెరికన్ ప్రభుత్వం, చరిత్రల మీద పార్లమాడికుడు అగు డాక్టర్ క్లింటన్ రాసిటర్ ఈ సెమినార్‌లో ప్రధానముగా పాల్గొంటున్నారు ఉస్మానియా యూనివర్సిటీ లో ఫుల్ బ్రయిట్ ఫెలోగా ఉంటున్న డాక్టర్ డి. లేర్స్ సెమినార్‌కి అధ్యక్షత వహిస్తున్నారు.

అమెరికన్ కాన్సల్ డాక్టర్ ఏ.డి మస్కాటీ సదస్యులకు స్వాగతము చెప్పారు.

నేటి ప్రభుత్వాలుఆర్థ్యాయధాల అభివృద్ధివల్లమా, ఆసియా, ఆఫ్రికాలలోని కోట్లాది ప్రజల అభివృద్ధి కాంక్షవల్లమా గొప్ప సవాళ్ళను ఎదుర్కొంటున్నవి అన్నారు డాకృష్ణమాచారి

ఈసవాళ్ళను ఇండియా, అమెరికాలు ప్రజాస్వామిక రాజ్యాంగాలు ఎదుర్కొనగలవా? అని ప్రశ్నించుకొని అవి ఎదుర్కొనగలవని ఆయనే జవాబు చెప్పారు. ప్రజాస్వామికేతర రాజ్యాంగాల కంటే, ఈప్రజాస్వామిక రాజ్యాంగాలలో ఈకొత్త శక్తులకు పర్దుబాటు చేసుకోగల శక్తులు ఉన్నవని అన్నారాయన.

ఇండియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సంబంధాలను గురించి చెబుతూ. ఇటువంటి సంబంధాలకు ఆధారమైన ఫెడరల్ సూత్రం రాజకీయ ఆలోచనకు అమెరికా సమకూర్చిన గొప్ప దోహదంఅన్నారు ఆయన. ఇండియా ఇంకా అనేకఇతర స్వతంత్ర దేశాలు యీ సూత్రాన్ని ఎంతగా అనుసరిస్తున్నది చూస్తే ఈ సూత్రం ఎంతమంచిదో తెలుస్తుందని అన్నారు శ్రీ కృష్ణమాచారి.

భారి ప్రజాస్వామిక దేశంగా తన సమస్యలకు రాజ్యాంగ బద్ధమైన ఆర్థిక అభివృద్ధి ప్రణాళికద్వారా పరిష్కరించుకొన యత్నిస్తున్న దేశముగా ఇండియా అంటే అమెరికన్లకు ఒక ప్రత్యేక అర్థం ఉన్నదన్నారు

తనవంటి అమెరికన్ రాజకీయ శాస్త్రవేత్తకి, తన దేశం వెలుపలస్వదేశములో ఉన్నప్పే భావించుకోగల 2 దేశాలలో ఇండియాలో ఒకటి అని (రెండవది స్విట్జర్లండు) అన్నాడు.

డాక్టర్ రాసిటర్ "అమెరికాలో ప్రెసిడెంటు, కాంగ్రెసు సుప్రీంకోర్టు ఈ 3 శాఖల మధ్యగల సంబంధా"లను గురించి ప్రసంగించారు. మధ్యాహ్న సమావేశంలో కర్నాటక యూనివర్సిటి ప్రొఫెసర్ జి ఎస్ హళప్ప "ఇండియా రాజ్యాంగంలో అసాధారణ అంశాలు"గురించి ప్రసంగించారు మైసూరు మహారాజా కళాశాలకు చెందిన డాక్టర్ కె.పాచ్.చెలువరాజ్ "ఇండియాలో సుప్రీంకోర్టు భూమిక" గురించి ఉపన్యసించారు. ప్రతి ప్రసంగం తరువాత దానిమీద చర్చ జరిగింది.

—...

300మంది టెహరాన్ విద్యార్థుల అరెస్టు

టెహరాన్, జనవరి 22

టెహరాన్ విశ్వవిద్యాలయ విద్యార్థులు జరిపిన ప్రదర్శనలలో మూడువందలమంది అరెస్టు చేయబడినారు. విశ్వవిద్యాలయ విద్యార్థులకు పోలీసులకు జరిగిన ఘర్షణలో పోలీసులు తుపాకి మడమలను బాష్పవాయువును ప్రయోగించారు.

గాయపడిన 15మందికి ఆస్పత్రిలో చికిత్సచేశారు, పోలీసులు యూనివర్సిటీ ప్రాంతంలోను అన్ని ప్రధాన వీధుల్లోను కాపలా కాస్తున్నారు. టెహరాన్‌లో సభలు సమావేశాలు ప్రదర్శనలు నిషేధింపబడినవి.

క్రుశ్చేవ్‌పట్ల పశ్చిమ దేశాల సానుభూతి

కూడదని రస్క్ వివరణ

వాషింగ్టన్, జన 22

రష్యా నాయకత్వంలో మార్పు పశ్చిమదేశాలకు మిక్కిలి నష్టదాయకమను సిద్ధాంతంపై క్రుశ్చేవ్‌పట్ల పశ్చిమ దేశాలు సానుభూతి చూపగూడదని అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్ అన్నారు.

అమెరికా న్యూస్, వరల్డు రిపోర్టు పత్రిక విలేఖరితో "క్రెంలిన్‌లో ఏమి జరుగుచున్నదో మనకు తెలియదు. రష్యా ప్రభుత్వ విధానాలు, చర్యలను అమెరికా యెదుర్కోవాల్సి వుంది" అని రస్క్ చెప్పారు.

...—

బొంబాయికి డెన్మార్కు ప్రధాని ఆగమనం

బొంబాయి, జన 22

డెన్మార్కు ప్రధాని విగ్గో క్యాంప్ మ్యాన్, శ్రీమతి క్యాంప్ మ్యాన్ ప్రత్యేక విమానంతో ఆగ్రా నుండి నేడు 12-50 గంటలకు యిచటికి వచ్చారు.

.....

శాంతికి ఆహారం కార్యక్రమం క్రింద అమెరికా ఆహారం పంపిణీ

మద్రాస్, జనవరి 22

శాంతికి ఆహారము కార్యక్రమము క్రింద అమెరికా వ్యవసాయోత్పత్తులు వర్ధమాన దేశాలలో కోట్లాది ప్రజలకు పంపిణీ అవుతున్నవి. వీటిలో ఎక్కువ భాగము దిగుమతి చేసుకొంటున్న ఇండియాలో, అవి వ్యవసాయాభివృద్ధికి అనేక విధాల తోడ్పడుతున్నవి. ఈ కార్యక్రమము క్రింద మద్రాసు, కేరళ, పంజాబు రాష్ట్రాలలో బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి ఆహార పదార్థాలు విరాళముగా లభిస్తున్నవి.

ఇకా ఈ కార్యక్రమము పరంగా ప్రతి భారతీయుడూ తమ దేశము ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి అవకాశము కలుగుతున్నది. అమెరికన్ గోధుమలు తదితర ఆహార పదార్థాలను వినియోగదారులకు అమ్మగా వచ్చిన క్రయధనాన్ని భారత ప్రభుత్వము అమెరికాకు రూపాయలలో చెల్లిస్తుంది. దీనిలో అమెరికా 87 శాతము తిరిగి గ్రాంటులు అప్పుల రూపములో భారత ఆర్థికాభివృద్ధి విద్య, ప్రజారోగ్య, సాంఘికసంక్షేమ పథకాలకే ఇస్తున్నది. తతిమ్మా 13 శాతము ఇండియాలో అమెరికా ప్రభుత్వ అవసరాలకు వినియోగించబడుతున్నది.

ఈ గ్రాంట్లు, ఋణాలు అధిక భాగము హీరాకుడ్, నాగార్జున సాగర్, కోసి, తుంగభద్రవంటి నదీలోయ ప్రాజెక్టులకు ఇవ్వబడి ఒకప్పుడు వరదలతో పంటలు, ఆస్తులు, ప్రాణనష్టాలకు కారణమైన ఈనదులు ఇప్పుడు ఆ ప్రాంతాలను నందనోద్యానాలుగా చేస్తున్నవి.

—

ప్రత్తినుంచి సాగే దారాల తయారీ

వాషింగ్‌టన్, జనవరి 22

అచ్చుగా ప్రత్తినుంచిసాగేదారాలు తయారుచేసే పద్ధతిని అమెరికా వ్యవసాయ శాఖవారు పరిశోధనలో కనిపెట్టారు. ఇటువంటి దారాలతో నేసిన గుడ్డకోసము ఇప్పుడున్నగిరాకీ దీనితో తీరగలదని భావిస్తున్నారు.

ఈ పద్ధతిలో మూడు రకాల దారాలు తయారుచేస్తారు. ఒక రకం సాగేది మరొక రకము చిన్న తీగె చుట్టలాగా ముడుచుకొనేది. ఇంకొక రకము రసాయనాలు కలిసిన గుడ్డ. అమెరికా వ్యవసాయశాఖ కనుగొన్న ఈ పద్ధతులను వ్యాపారరీత్యా ఉపయోగించుడటానికి కొన్ని సంస్థల వారికిచ్చారు. ప్లాస్టిక్ పూత వేసిన కారు సీటుకవర్లకు, కారుబాడీ లైనింగుకి, కుట్టుపని, దుస్తులు, మామూలు దుస్తులు, లేసులు, మేజోళ్ళు బిన్నీలు, స్నేట్టర్లు టేబుల్ క్లాత్‌వంటి వాటికి ఇవి ఉపయోగించి చూస్తారు.

—

అల్జీరియాలో మారణహోమం

127మంది వధ, 209 మందికి గాయాలు

అల్జీర్స్ జనవరి 22

గత సోమవారము నుండి నిన్న రాత్రి 8 గంటల వరకు అల్జీరియాలో 127 మంది చంపబడినారు. 209మంది గాయపడినారు.

ఈ మరణించిన వారిలో 42 మంది యూరోపియన్‌లు గాయపడిన వారిలో 72 మంది యూరోపియన్‌లు కలరు.

పోయినవారము మంగళవారము నాడు 85 మంది చంపబడినారు, 87 మంది గాయపడినారు.

దేశ ఆర్థికాభ్యున్నతికి లఘుపరిశ్రమలు

ముఖ్యమని టూల్‌రూం సర్వీసెస్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాయ్ అభిభాషణ

హైదరాబాదు, జనవరి 22

దేశ ఆర్థికాభ్యున్నతికి లఘుపరిశ్రమల ప్రాముఖ్యము ఎంతో వుంది. భారతదేశాన్ని పారిశ్రామిక దేశముగా మార్చుకున్న భారతజాతి నవీనజాతి కాజాలదని ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ నేడిచట టూల్‌రూం సర్వీసెస్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

లఘుపరిశ్రమల సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యమున యీ సమ్మేళనము భారతదేశములో మొట్ట మొదటి పారిగా యీచట నిర్వహింపబడుతున్నది. లఘుపరిశ్రమల విభాగములో ఇంజనీరింగు పరిశ్రమల ఉత్పత్తిని పెంచుటకు గల అవకాశాలను యీ సమావేశము పరిశీలిస్తుంది.

టూల్‌రూమ్, మెషిన్‌టూల్స్ నిపుణుడు జాన్ డబ్ల్యు. లోహాలిన్ (అమెరికా) యునెస్కో ఫీల్డు ప్రతినిధుడు ప్రొ. జె.డబ్ల్యు మాలానౌస్కీ, దేశమందలి వివిధ పారిశ్రామిక క్షేత్రాలకు చెందిన నిపుణులు పలువురు సమ్మేళనములో పాల్గొనుచున్నారు.

"పారిశ్రామికీకరణలో లఘుపరిశ్రమల పాత్రవెలలేనిది. ఈ విషయం గ్రహించి ప్రభుత్వము గడచిన రెండు ప్రణాళికలలో లఘుపరిశ్రమ అభివృద్ధికి తగు మొత్తాలను కేటాయించింది. విన్న మొత్తాలను పెట్టుబడి పెట్టేవారు పారిశ్రామికీకరణ కార్యక్రమములో తమ సంపూర్ణ భాగాన్ని తీసుకోవాలని ప్రభుత్వము కోరింది. ఆ విషయములో పారిశ్రామిక క్షేత్రాలు, టూల్‌రూం సర్వీసులు" ఒక ముఖ్య చర్య" అని శ్రీ పాయ్ అన్నారు.

"ఉచిత సాంకేతిక సలహాలతో సమర్థవంతముగా నిర్వహింపబడు టూల్‌రూం స్వల్ప పెట్టుబడిచార్జలకు యెన్నో సమస్యలను తొలగిస్తుంది టూల్‌రూం సర్వీసుల అభివృద్ధికి ఈ సమావేశము ఏమి సూచనలు చేసినా ప్రభుత్వం ఆహ్వానిస్తుంది అని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

లఘుపరిశ్రమల సర్వీసెస్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ శ్రీ రామయ్య అతకుముందు స్వాగతము చెబుతూ "తృతీయ ప్రణాళిక కాలములో ప్రతి రాష్ట్రమందు 8 టూల్‌రూంలను యేర్పాటుచేయాలని లఘుపరిశ్రమల వర్కింగ్ గ్రూపు సూచించింది" అని చెప్పారు. దీనివల్ల లఘుపరిశ్రమల ఉత్పత్తి జాణ్యత పెరుగుటేగాక ఉత్పత్తిఖర్చు గూడా తగ్గుతుంది భారీపరిశ్రమలకు లఘుపరిశ్రమలు సహాయపడుటకు గూడా ఇది సహాయపడును.

సమ్మేళనములో చదివిన పేపర్లను శ్రీ రామయ్య సమీక్షిస్తూ పరిశ్రమలకు ముఖ్యముగా లఘుపరిశ్రమలకు సమ్మేళనము విలువయిన సలహాలను యివ్వగలదని ఆశించారు.

.....

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

వరంగల్, జనవరి 22

ములుగుకాలూకాలో, కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ సోమపుల్లయ్య జంగాలపల్లి, శ్రీ వీరారెడ్డి శ్రీ మస్తాన్ జాకారం, తమ పార్టీలో నిరంకుశత్వము, అవినీతిని సహించలేక కాంగ్రెసు పార్టీలో చేరుటకు జిల్లా కాంగ్రెసు కార్యాలయములో దరఖాస్తులు పెట్టుకొన్నారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారము

ములుగు నియోజక వర్గంనుండి రెండు పర్యాయములుకమ్యూనిస్టులు గెలుచుటచే, ఈసారి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. కృష్ణా (జంగాలపల్లి) ని గెలిపించుటకు, ములుగు. ఏటూర్ నాగారం, మంగపేట,వరంగాలకాలూకా మడిపల్లి, ప్రాంతాల కాంగ్రెసుకార్యకర్తలు ఉత్సాహంగా, ఐకమత్యంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ——

స్టేటు టీచర్సు యూనియన్ హైదరాబాదు పరిషత్ కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 22

స్టేట్ టీచర్సు యూనియన్ హైదరాబాదు పరిషత్తుశాఖ నూతన కార్యవర్గానికి యీక్రిందివారు ఎన్నికయినారు. అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎస్. సుబ్రహ్మణ్యం, టి. నారాయణాచారి, నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. డి. సంజీవరావు.

బొంబాయి ప్రాంతంలో చలిగాడ్పులు

బొంబాయి, జనవరి 22

బొంబాయి పరిసర ప్రాంతాలలో చలి విపరీతంగాఉన్నది. సాధారణంగా ఉండే వేడికన్నా ఆరు డిగ్రీలు తగ్గిపోయింది.

చలిగాడ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం జనవరి 24

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 అబ్దుల్ కరీంఖాన్, హీరాబాయ్ బరోడేకర్: 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 ఆదాన్, 7-30 లోతులు కోరినపాటలు, 8-00 నలుగు రేమంటారు? నాటక రచన: సత్యం శంకర మంచి, 8-30 గేయమాలిక, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగమ్ సంగీత్, 10-00కి ఆర్. బెహారీబువా: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12.10 పాతాల సావిత్రిదేవి, 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 మామిడి చిగుళ్ళు సంగీత రూపకము రచన: దాశరథి నిర్వహణ: ఎమ్. తె రావు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, (హైద్రాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

6 వ సంయుక్త వారం!

ఎన్. ఎ. టి. వారి:

గులేబకావళి కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, బుస్యేంద్రమణి, బాల కృష్ణ, పద్మనాభం, నల్లరామమూర్తి.

ప్రభాత్ - హైదరాబాద్. ఆటలు: 2-45, 6-00, 9-30

అలంకార్ - సికింద్రాబాద్. ఆటలు: 6-00, 9-30

రామా వరంగల్ శ్రీప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

8 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు (తెలుగు)



తా॥ నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రాజసులోచన, ఇ. వి. సరోజ.

దీపక్ మహల్ హైదరాబాద్ 2-30, 6-00, 9-30 గం॥

రాజేశ్వర్ సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

శివ సంయుక్త వారం

విశ్వశాంతి పిక్చర్స్ శ్రీ జీవితం (తెలుగు)

తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.

రీగల్ టాకీస్ - బైరతాబాద్ ఆటలు: 6-15, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్

—అన్నపూర్ణా విడుదల.

4 వ సంయుక్త వారం

సుభోధవ వారి: బికారి రాముడు

తా: కాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత.

సాగర్ హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

చిత్రా సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.

మార్కండేయ వరంగల్

—సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

దిగ్విజయముగా నడచుచున్నది.

ప్యాలెస్ - హైదరాబాద్. ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30

సిటిజన్స్ ఫిల్మ్స్ టెక్నికలర్ సమర్పణ:

గంగా జమున

తా॥ దిలీప్‌కుమార్ * వైజయంతిమాల * నాసిర్ ఖాన్

సంగీతం: నౌషాద్. దర్శకత్వం: నితిన్ బోస్.

9 వ వారము: మరియు అశోక్ నిజామాబాద్. 7 వ వారము: లక్ష్మి గుల్బర్గా. చంద్రకాంత్ రాయ్‌చూర్.

—డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిల్మ్స్.

భారత అంతర్జాతీయ కేంద్రం

ఢిల్లీలో ప్రారంభోత్సవం

న్యూయార్కు- జన 22

న్యూఢిల్లీలో నేడు భారత అంతర్జాతీయ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిగింది. రాకీ ఫెల్లర్ ఫౌండేషన్ ట్రస్టీల బోర్డు చైర్మన్ మూడవ జాన్ డి రాకీ ఫెల్లర్ సతీ సమేతంగా దీనికి హాజరయినారు. ఈ ప్రారంభోత్సవాని భారత ప్రధాని, ఉపరాష్ట్రపతి హాజరయినారు. భారతాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ తమ సందేశాన్ని పంపారు.

మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘాధ్యక్షుడు అయిన డాక్టర్ సి డి దేశ్‌ముఖ్ ఈ కేంద్రానికి ప్రెసిడెంటుగా ఉంటున్నారు. 1959 మార్చిలో ఇది ప్రారంభమయినప్పటి నుంచి రాకీ ఫెల్లర్ ఫౌండేషన్ సహాయం చేస్తున్నది

న్యూఢిల్లీలో 5న్నర ఎకరాల విస్తీర్ణంగల ప్రదేశంలో నిర్మింపబడిన ఆ కేంద్రంలో విదేశీ, భారతీయ ప్రముఖులు సమావేశమై సాంస్కృతిక వికేకపూరిత విషయాలను చర్చిస్తుంటారు. సందర్శిస్తున్న విద్యావేత్తలకు బసలతోపాటు ఆ కేంద్రంలో గ్రంథాలయమూ, సమావేశాలూ, ఉపన్యాసాలు, మొదలైన కార్యక్రమాలు జరిగేటందుకు తగిన సదుపాయాలూ ఉన్నవి.

ప్రపంచం నలుమూలలా మానవ సంక్షేమాన్ని పెంపొందించే లక్ష్యంతో రాకీ ఫెల్లర్ ఫౌండేషన్‌ను 1913 లో స్థాపించారు ఆ ఫౌండేషను భారత దేశంలో సుదీర్ఘ, విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ప్రస్తుత అమెరికా విదేశాంగ మంత్రి శ్రీడీన్‌రస్క్ ఆ ఫౌండేషన్‌కు ప్రెసిడెంటుగా ఉండేవారు. ఇప్పుడు డాక్టరు తె. జార్జి హారర్ ప్రెసిడెంటుగా ఉంటున్నారు.

భారత దేశంలో వ్యవసాయం, క్రిమిశాస్త్రాల్లో సహకార కార్యక్రమాలు, వ్యవసాయ, వైద్య, ప్రకృతి శాస్త్రాల్లో ఒక కార్యాలయం, స్థానిక సంస్థలను పటిష్ఠం చేసేటందుకు సహాయంగా ఇచ్చే పథకం, ఫెలోషిప్ స్కాలర్ షిప్ కార్యక్రమాలెన్నింటినో ఆ ఫౌండేషను నిర్వహిస్తున్నది.

ఈ కార్యక్రమాల క్రింద ఒక్క 1961 లోనే ఆ ఫౌండేషను 10 లక్షల డాలర్లకుపైగా వెచ్చించింది. నిర్మాణ కార్యక్రమాలకు సహాయంగా ఇండియా ఇంటర్నేషనల్ సెంటరుకు ఆ ఏడాదిలో 1,57,500 డాలర్లను ఆదనముగా గ్రాంటుగా ఇచ్చింది.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

పరీక్షా తేదుల ప్రకటన

హైదరాబాద్, జనవరి 22

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శిగారు ఇట్లు ప్రకటించుచున్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ, విశారద- పూర్వోత్తర భాగ పరీక్షలు 1932 ఫిబ్రవరి 11,12, 13 ఆది, సోమ, మంగళ వారములలో అన్ని పరీక్షా కేంద్రములయందు పరీక్షలు జరుగును. అనుమతి పత్రములు యీనెల 31వ తేదీ వరకు ఆయా పరీక్షా కేంద్ర వ్యవస్థాపకులకు పంపబడును. నేరుగా పరీక్షా శుల్కము చెల్లించిన అభ్యర్థులకు వారి విలాసమునకు పంపబడును.

—...—

గౌహతి విశ్వవిద్యాలయ వ్యవహారాల విచారణకు కమిటీ నియామకం

షిల్లాంగ్, జనవరి 22

కర్నాటక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, గ్రాంట్స్ కమిషన్ సభ్యులు శ్రీ డి. సి. పటేల్ అధ్యక్షతన 4 గురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని గౌహతి విశ్వవిద్యాలయ వ్యవహారాలను విచారించి 1962 జూన్ 30వరకు నివేదికనంద జేయుటకయి అస్సాం గవర్నర్ జనరల్ ఎస్.ఎమ్. నగేశ్ నియమించారని అధికార రీత్యా ప్రకటించబడింది.

మ॥11-30 రాష్ట్రగానము. 11-40 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాదు నుండి రిలే), 12-10 లలిత సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 ఎమ్. నరసింగరావు . వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష, 7-40 విరామ సంగీతం, 7-45 లలిత సంగీతం, 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: ఎమ్ వేదకుమారి. 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-50 ఎమ్. నరసింగరావు: వీణ, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

'జాస్తి', కవి సన్మానము

కర్నూలు జన 22

పురపాలక మాధ్యమిక పాఠశాల ఆవరణమందు కర్నూలు హిందీప్రేమీ మండలివారు 10-1-1962 బుధవారం స్థానిక న్యాయవాదులు, మున్సిఫ్ కాన్సిలరు అయిన శ్రీ పట్టాభి రామయ్యగారి అధ్యక్షతను జాతీయ మధుర కవులైన శ్రీజాస్తి వేంకటనరసయ్యగారికి సన్మానము చేసిరి- పురప్రముఖులందరు సభనలంకరించిరి. కుమారి సుమిత్రా ప్రార్థనతో సభ ప్రారంభమైనది హిందీ ప్రేమీమండలి కార్యదర్శిగారైన శ్రీకె.వి శివశర్మ గారు కవిపరిచయ మొనర్చిరి. ఉస్మానియా కళాశాల హిందీ, తెలుగు పండితులు, మహాకవులు అగు శ్రీ షేక్ దావూదు సాహెబ్‌గారు ప్రశంసా పంచరత్న పద్యములునుపఠించి శ్రోతలను ఆనంద ముగ్ధులొనొనర్చిరి కవిగారికి శాల్వీరవు శాలువను బహూకరించిరి. శ్రీగద్వాల నరసింహులుగారు ప్రేమి మండలి తరపున సన్మానపత్రమును పఠించి కవిగారికి సమర్పించిరి. హిందీప్రేమీమండలి వారు కవిగారికి వస్త్రములు, నూట పదియారు రూప్యములు అధ్యక్షుల ద్వారా సమర్పించిరి. కవిగారు వినయభరితమైన తమ కృతజ్ఞతాపూర్వక సన్మాన సమాధానమును యిచ్చిరి. కవిద్వార హిందీపరీక్షలలో కృతార్థులైన విద్యార్థులకు సర్టిఫికేట్లు యివ్వబడినవి. శ్రీ కె వి. శివశర్మగారు వందనసమర్పణగావించిరి. జనగణమన గానముతో సభ సమాప్తమయ్యెను.

హైద్రాబాదు జిల్లాలో రోడ్డు కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 22

హైదరాబాద్ జిల్లా పరిషత్ స్థాయీ సంఘం జనవరి 10వ తేదీనసమావేశమై గ్రాంటు ద్వారా పొందిన రు.10,80,00 ల అంచనాతో హైద్రాబాదు జిల్లాలో చేపట్టిన రోడ్డు కార్యక్రమానికి తోడు మరొక లక్షరూపాయల మంజూరును తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని కోరవచ్చునని తీర్మానించింది.

ఇదివరకటి జిల్లా బోర్డుల రోడ్లను 76 వేల రూపాయల అంచనా ఖర్చుతో నిర్వహించాలని కూడా ఈ సంఘం తీర్మానించింది

సమావేశానికి హాజరయినసభ్యులు: హైద్రాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య, తాండూరు పంచాయతీ సభ్యులు శ్రీ అహమ్మద్ షరీఫ్, తాండూరు పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ పర్వతప్ప కొర్వార్.

—...—

అష్టగ్రహకూటారిష్టశాంతి

హైదరాబాదు, జన 22

శ్రీ ప్లవనామ సంవత్సర పుష్య మాసమున (ఫిబ్రవరి 1962 సంవత్సర మొదటి వారమున) యెనిమిది గ్రహములొక్క రాశిలో (మకర రాశియందు) కలియుటవలన, ప్రపంచమున మహోపద్రవములు, రోగాదిఅరిష్టములు, పశుసస్యాది నాశనము మొదలగు అనర్థములుఉత్పన్నమగునని చెప్పబడుచున్నవి.

అట్టి రాబోవు కష్టముల నివారణార్థమును గ్రహదోష శాంతి ద్వారా లోక కళ్యాణార్థమును సికింద్రాబాదు చిత్రాటాకీసు వద్దనున్న శ్రీరాందీన్ దేవాలయమునందు వేంచేసియున్న శ్రీ పార్వతీ పరమేశ్వరులకు స్వస్తి శ్రీ ప్లవనామ సం॥ పుష్య॥ బ॥ 2 సోమవారము దిన- 22-1-62 రోజున సూర్యోదయము లగాయతుమహా నాస పూర్వక మహారుద్రాభిషేకము విశ్వార్చన,కుంకుమార్చనలు వేదపారాయణ నవగ్రహజపము, సూర్యనమస్కారములు మొదలగునవి జరుపబడినవి.

అంతర్ కళాశాల వాలీబాల్ పోటీ

నరంగల్, జన 22

ఇక్కడ జరుగుతున్న అంతర్ కళాశాల వాలీబాల్ టోర్నమెంట్స్‌లో ఫైనల్స్ పోటీలో నిజాం కాలేజ్ జట్టును, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు ఓడించింది. ఆట మొత్తంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విజృంభించి విజయాన్ని సాధించింది. స్కోరు వివరాలు: 15-12, 15-4, 15-6.

ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయ సప్తమ వార్షికోత్సవం

రావెల, జన 22

"గ్రంథాలయాల ద్వారా ప్రజలు మంచి విజ్ఞానవంతు లగుచున్నారని పాఠకులకు తగిన పుస్తకములు అందజేయుట గ్రంథాలయ కార్యకర్తల బాధ్యత" అని యీనెల 15 వ తేదీన గుంటూరు తాలూకా రావెల గ్రామములోని ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయ సప్తమ వార్షికోత్సవ సందర్భమున జరిగిన బహిరంగసభలో శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అన్నారు.

ఇంకా యిలా ఉపన్యసించిరి:" దేశములో యిపుడున్న యిటువంటి రాజకీయ పార్టీలవలన ప్రజలకు ఉపయోగం కలుగుడలేదనిపార్టీహిత ప్రభుత్వ మేర్పరచుట దేశ శ్రేయస్కరమని, రాష్ట్ర శాసనసభలోని ఎక్కువ మంది సభ్యులుగల రాజకీయపార్టీ నాయకుని మంత్రి వర్గ మేర్పరచమనుట మంచి పద్ధతి కాదని శాసన సభలోని అన్ని పార్టీల సభ్యులంతా కలసి ముఖ్య మంత్రిని ఎన్నుకొనవలయునని కేంద్ర ప్రజాప్రతినిధుల సభలో కూడ యిదే విధముగ జరుగవలయు"నని చెప్పిరి.

సభకుగుంటూరుతాలూకాగ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ చుండూరి అప్పారావు అధ్యక్షతవహించారు.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ గుడిపూడి నరసింహారావు గత ఏడు సంవత్సరాలనుండి జరిగిన గ్రంథాలయాభివృద్ధిని తన నివేదికలో చదివారు.

సభానంతరము శ్రీ అవులగోపాలకృష్ణమూర్తిచే విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి.

సాయంత్రం గ్రామములో జాతీయ జండాతో ఊరేగింపు జరిగినది.

16వ తేదీన గుంటూరు తాలూకా గ్రంథాలయ మహాసభ యిక్కడ జరిగినది. సభకు జాతీయ కవి శ్రీ జాస్తి వెంకటనరసయ్య అధ్యక్షత వహించిరి మొదట గుంటూరుతాలూకా గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీచుండూరి అప్పారావు సభాధ్యక్షునికి సన్మానపత్రము చదివిరి. తర్వాత గత ముప్పై సంవత్సరాలనుండి జరుగుచున్న సంఘాభివృద్ధిని తన నివేదికలో చదివిరి.

"ఈవాడు జరుగుచున్న శాస్త్రాభివృద్ధికి గ్రంథాలయాలే కారణ"మని గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త ఉపన్యసించిరి.

"గతపదుసంవత్సరాలనుండి జరుగుతున్న యీ ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయాభివృద్ధిని చూచి నేను చాలసంతోషిస్తున్నా"నని విద్వాన్ గోగినేని కనకయ్యగారు ఉపన్యసించిరి-

పై రెండు రోజులు గ్రంథాలయములో గ్రంథములు, పత్రికల ప్రదర్శనము జరిగినది.

—...—

మార్చిలో ఢిల్లీకి నేపాల్ రాజు రాక

ప్రధాని నెహ్రూతో సంప్రదింపుల నిమిత్తం

న్యూఢిల్లీ, జన 22

ప్రధాని నెహ్రూతోను ఇతర భారత నాయకులతోను సంప్రదించడానికి నేపాల్ రాజు మహేంద్ర త్వరలో ఢిల్లీకి రాగలడని తలచబడుతున్నది. మార్చి ఆఖరుకుగాని లేక ఏప్రిల్ మొదటి వారంలో గాని నేపాల్ రాజు ఢిల్లీకి వస్తారు. నేపాల్‌లోని భారత రాయబారితో విదేశాంగ మంత్రాంగ అధికారులు సంప్రదించినమీదట ఆ సమయాన్ని నిర్ణయించారు.

.....

కిషన్‌బాగ్ దేవాలయంలో విష్ణు సహస్రనామార్చన

హైదరాబాదు, జన 22

రాజేందర్ రోడ్డులోగల కిషన్ బాగ్ దేవాలయం పాలకవర్గం యాజమాన్యమున ఈ నెల 24 వ తేదీనుండి 28 వ తేదీవరకు శ్రీ విష్ణు సహస్రనామ, అక్షరచన, దేవాలయ ఆవరణలో నిర్వహించబడును. ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు సుప్రభాతం, వేదపారాయణం, సహస్రనామార్చన జరుగును సాయంత్రము జపసాధన, భజనలు నిర్వహించబడును.

.....

హాజరత్ రజన్ పావలీ ఉరుసు

ఆదిలాబాదు, జనవరి 22

హాజరత్ రజన్ పావలీ ఉరుసు యిటీవల యిక్కడ జరిగింది. ఈఉత్సవానికి 15 వేల మందికి పైగా ప్రజలు హాజరైనారు. ఈ సందర్భములో ఉరుసును తిలకించవచ్చేవారి సౌకర్యార్థం ప్రత్యేక మోటారు సర్వీసు నిర్వహించబడినది. ఉరుసు జరిగిన నాటి రాత్రి ఈమోటారు సర్వీసుకు చెందిన ఒక కారు ప్రమాదానికి గురి అయినదని దానిలోని ప్రయాణికులకు యెలాంటి హాని వాటిల్లలేదని తెలుస్తున్నది.

నగర వార్తలు

నగరంలో డా॥ బూర్గుల రామకృష్ణరావు కార్యక్రమం

బాగ్‌లింగంపల్లిలోని రాధాకిషన్ గృహము, వెజ్‌బాయ్ బాలనివాస్, మరియు రాధాకిషన్ బాలికాశ్రమమును ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు సందర్శించి ఈసంస్థలలో నడుపబడు విద్యా సహాయక సొసైటి నిర్వహించిన కార్యక్రమములను తెలుసుకొన్నారు శ్రీ వి. కె. ధాగె దంపతులు, డా॥ జి. యస్ మేల్కోటే, డా॥ ఎ కె పాహా దంపతులు రాజాత్యంబక రాజ్ దంపతులు, స్కాట్లాండ్ నాయకుడు ధన్‌రాజ్ దంపతులు యు పి గవర్నరు డా. రామకృష్ణరావునుఆహ్వానించారు

—...—

ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమల సమ్మేళనం

జనవరి 28, 29ల్లో విజయపురిలో

హైదరాబాదు, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల సమ్మేళనము యీనెల 28, 29 తేదీలలో విజయపురి (నాగార్జునసాగర్ డాం దగ్గర) లో నిర్వహింపబడును.

సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవము జరుపుతారు. అఖిల భారత ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల సంఘము (బొంబాయి) ఉపాధ్యక్షులు శ్రీ అన్నా సాహెబ్ సహస్రబుద్ధి అధ్యక్షత వహిస్తారు. ఈ సమ్మేళనములో ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల ప్రదర్శన జనవరి 27 నుండి ఫిబ్రవరి 6 వరకు నిర్వహింపబడును. సర్వోదయ ఆశ్రమాధ్యక్షుడైన నిర్వహింపబడు ఈపరిదర్శనకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము జరుపుతారు.

—...—

పౌరసరఫరాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం.4412

హైదరాబాదు, జనవరి 22

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుంటలు బియ్యం	52-00 54-00
గుజ్జులు	55-00 57-50
నెం. 19 నెంబర్లు	58-00 53-50
దొడ్డు బియ్యం	50-00 52-00
గర్కులు	51-00 59-00
నానకరాంలు	58-00 57-50
బంగారు తీగెలు	70-00 73-00
గొట్టెబియ్యం	43-00 46-00
24 నెంబర్లు	69-00 72-00
ఎస్.టి.కె. బియ్యం	69-00 71-00
కొత్తసాంబర్లు	61-00 67-50
పాతసాంబర్లు	72-00 84-00
కుసుమ బియ్యం	61-00 68-00
పచ్చజొన్నలు	84-00 85-00
చట్టి జొన్నలు	85-00 89-50
తెల్లజొన్నలు	42 00 45-00
పసుపు	121-00 132-00
కందులు పెద్దవి	40-00 43-50
కందులు చిన్నవి	85-00 87-00
మినుములు	65-00 68-00
సెనగలు	47-00 49-00
పెసలు	42-00 45-50
ఉలవలు	28-00 30-00
తెల్లం	25-00 33-00
మిరపకాయలు	70-00 130-00
చింతపండు	87-00 125-00
పుల్లిగడ్డ	10-00 14 25
దొల్లిగడ్డ	90-00 100-00
తెల్లనువ్వులు	106-00 125-00
ఆముదాలు	68-00 69-00
ధనియాలు	58 00 62-00
కుసుమలు	47-00 58-00
యిలాతివల్కు పెద్దది	97-00 105-00
యిలాతివల్కు నం॥ 18	78-00 83-00
జిన్ని గోధుమలు	64-00 69-00
కర్ణాతి గోధుమలు	55-00 62-00
పత్తిగింజలు	84 00 87-00
కందిపప్పు పెద్దది	59-00 60-00
కందిపప్పు చిన్నది.	52-00 58-00
పెసరపప్పు	58 00 59-00
మినుపపప్పు	87-00 89-00
పెసరపప్పు	59-00 60-00
పల్కునూనె 10 కిలో	19-00 19-12
కల్నిపిండి	23-75 24-00
అనుములు	37-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

కొత్తరకం ప్రత్తిమొక్కలు

ప్రత్తిపంటలో చీడల నివారణకు అమెరికన్ శాస్త్రజ్ఞుల కృషి

స్టేట్ కాలేజి (మిసిసిపి), జన 22

ప్రత్తిపంటలో చీడలను నివారించటానికి వ్యవసాయ అమెరికన్ శాస్త్రవేత్తల బృందాలు చురుకుగా పని చేస్తున్నవి ఈ కృషివల్లమంచిఫలితాలు సమకూరుతున్నవి చీడపురుగుల ఆహారమయిన పువ్వులలోని మధువు నెక్టర్‌ని వాటికి అందకుండా చేయగల ప్రత్తిజాతులను అభివృద్ధిపరచటం ఈ కృషిలక్ష్యం.

ఈవిధంగా అభివృద్ధి చేయబడిన కొత్తజాతి ప్రత్తిమొక్కలలో మధువు పువ్వువిచ్చేటప్పుడు ఉత్పత్తి అవుతుంది. ఈ మధువు పువ్వులలో అతి స్వల్ప కాలమే ఉంటుంది కాబట్టి చీడపురుగులకు అది లభించదు.

మెట్టపొలాలలోని ప్రత్తిమొక్కలకి మధువు ఆకులమీద, పూల తొడిమల మీదకూడా ఉంటుంది ఈ మధువు వసంతఋతువు మొదలు శరదృతువు దాకా ఉంటుంది. ప్రత్తిఆకుపురుగులు, కాబేజి లూపర్, పింక్‌బాల్ పురుగు, కాటన్‌బాల్ పురుగు, బాల్ వీవిల్, ఈ మధువులోసం ఈ ఋతువంతా ప్రత్తిఆకులను కొట్టివేస్తుంటవి, ఇందువల్ల ప్రత్తి మొక్కలు చచ్చిపోతుంటవి.

ఈ పరిశోధనవల్ల ప్రత్తిమొక్కల ఆకులు, తొడిమలపై మధువు పుట్టకుండా చేయగలిగారు.

అమెరికాలో విస్తారంగా పండించే ఎంపైర్ జాతి ప్రత్తిమొక్కను పరిశోధకులు పరిశీలించారు. ఈ జాతి మొక్కకు మధువు పువ్వులోనేఉత్పత్తి అవుతుంది. మధువుఆకులు, తొడిమల మీద ఉత్పత్తిఅయ్యే మొక్కలలో కంటే ఎంపైర్ జాతి మొక్కలలో ఆకు పురుగులు లూపర్లు 7 నుంచి 10 రెట్లు హెచ్చుగా ఉంటవని ఈ పరిశీలనవల్ల తేలింది.

మరొక పరిశీలనలో మధువు తక్కువగా ఉండే మొక్కలలో కంటే ఎంపైర్ జాతి మొక్కలలో పింక్‌బాల్ పురుగులు రెండురెట్లు జాస్తిగా ఉన్నట్లు కనుగొనబడింది.

బాగా ఎగిరే చిమ్మట పురుగులు (రెక్కలకీటకాలు) ఇతర మొక్కలు పుష్పాలమధువుమగ్గిలి ప్రత్తి మొక్కలమీద గుడ్లుపెడతవని సైంటిస్టులు తెలుపుతున్నారు ప్రత్తి మొక్కల ప్రక్కనే వేరేమంచిమధువు నిచ్చే మొక్కలుకూడా ఉన్నట్లయితే కీటకాలు ప్రత్తిమొక్కలమీద వాలకపోవచ్చును. వేసవికాలంలో యితర మొక్కలు ఉండవుకాబట్టి ఈకీటకాలు చచ్చిపోతుంటవి. అంతే కాకుండా ఇతర మొక్కల ఆకులు తొడిమల మీద మధువులేనందువల్ల కూడా ఈ కీటకాలు చచ్చిపోతుంటాయి.

ప్రత్తిమొక్కలమీద తెట్టెలుపెట్టే కాటన్ ఆఫిడ్ మీలీబగ్ వంటి కీటకాలను- ఈ కొత్తజాతి మొక్కలను పెంచాలంటే- సాంప్రదాయక పద్ధతులతో నిరోధించాలి. ఈ మొక్కలలో మధువులభించనప్పుడు ఆకుపురుగులు ఈ తెట్టెలను తింటూ ఉంటవి. మీలీబగ్ పెట్టిన తెట్టెలను ఆకు పురుగులు తినివేస్తున్నట్లు ఒక పరిశీలనవల్ల కనుగొనబడింది.

మధువు తక్కువగా ఉండే ప్రత్తి మొక్కల ప్రత్తి మొదట్లో మామూలు ప్రత్తివలె ఉండలేదు. దానినుంచి తీసే దారాలుకూడా శ్రేష్ఠంగా లేవు. కాని తర్వాత జరిపిన ప్రయోగాల ఫలితంగా ఈ ప్రత్తికి శ్రేష్ఠతవచ్చింది, ఇప్పుడు ఈ రకం ప్రత్తి ప్రమాణములోనూ, శ్రేష్ఠతలోనూ మామూలు ప్రత్తితో పోటీచేయగలస్థితిలోఉన్నది. ఈ పరిశోధనను ఇంకా కొనసాగించి ప్రయోగాలు చేసినట్లయితే మధువు లేని మొక్కలనుంచి తీసేప్రత్తిని మెట్టపొలాల ప్రత్తికి సమానముగా తీసుకురావచ్చుననీ, ఉత్పత్తిదారులకు, పారిశ్రామికులకు తృప్తికలిగించేదారాన్ని దీనినుంచి ఉత్పత్తి చేయవచ్చుననీ భావించబడుతున్నది,

మద్రాసులో జరుగనున్న జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలో ఏర్పాటు అవుతున్న అమెరికన్ మంటపంలో ఇటువంటినమూనాల పరిష్కారానికి పరిశోధన ఎట్లా తోడ్పడుతున్నదీ చూపిస్తారు.

నీరుపెట్టే కాలువల లోతు

ఎక్కువగా ఉన్నందువల్ల కలిగే ప్రయోజనాలు

మాస్కో, జనవరి 22

పత్తిపొలాల్లో మొక్కలకు నీరు పెట్టే కాలువలలోతు యెక్కువగా ఉంటే తక్కువ నీరే సరిపోతు దని ఈ విషయంలో ప్రవీణురాలైన యూనియాచపోవ్‌స్కయా తెలియజేస్తున్నారు. కాలువ ఒక మీటర్‌లోతు ఉన్నట్లయితే, మామూలుపద్ధతిలో పెట్టే నీటిలో సగమే మొక్కలకు సరిపోతుందని ఆమె కనిపెట్టారు.

మామూలుపద్ధతిలో ఒక హెక్టర్ భూమికి ఎనిమిదివేల క్యూబిక్ మీటర్ల నీరుపెట్టవలసి వచ్చేచోట యీ కొత్త పద్ధతినుసరించి వాలుగువేల క్యూబిక్ మీటర్ల నీరుపెడితేనే సరిపోయింది. ఇంకొకవిశేషం యేమిటంటే, యీ పద్ధతిని ఒక్కొక్క హెక్టర్ భూమిలో 47 సెంట్ల పత్తి పండింది. అంతేగాక యీ పద్ధతివల్ల నేలసారంకూడా హెచ్చింది.

.....

రారపోకలు

యూనియన్ కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీఆబిద్ అలీ జనవరి 25వ తేదీ ఉదయం

నేటి నుండి,
25 వ తేది గురువారం వరకు
ప్రతిరోజు 2—30 గంటలకు
ప్రత్యేక మ్యాటినీ

'అపూర్వ చింతామణి'

కమల్ టాకీస్
హైద్రాబాద్

స్థానికవార్తలు

ఆంధ్ర సారస్వత పరిషత్తు నూతన భవన ప్రవేశోత్సవము 23-1-62 శుక్రవారము సాయంకాలము ఆరున్నర గంటలకు జరుగును. సభకు ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్.వి.పి. పట్టాభిరామారావుగారు అధ్యక్షత వహింతురు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు ప్రారంభోత్సవము గావింతురు. యీ సందర్భమున పరిషత్తునూతన ప్రచురణ 'ప్రాకృతభాషాతత్త్వ శాస్త్ర చరిత్ర'ను ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు ఆవిష్కరింతురు. సాంస్కృతిక కార్యక్రమంతో ఉత్సవము సమాప్తమౌతుంది.

జంటనగరాలలో

జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవంరోజున
12-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

ఆచార్య చతుర్ సేన్ శాస్త్రి వ్రాసిన "ధర్మపుత్ర" గ్రంథం ఆధారంగా వ్రాయబడిన స్క్రీన్ ప్లే.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

'ధర్మపుత్ర'

—:తారాగణం:—

* మాలాసిన్హా,
* శశికపూర్,
* రెహమాన్,
* ఇంద్రాణిముఖర్జీ,
* మనోమోహన్ కృష్ణ,
* తబస్సుమ్,
* దేవన్,
* రోహిత్,
* నిరూపరాయ్.

నిర్మాత: బి. ఆర్. చోప్రా

దర్శకుడు: యాష్ చోప్రా

మాటలు: అక్తర్-ఉల్-ఇమాన్
పాటలు: సాహిర్.
సంగీతం: ఎస్. దత్తా.

జమున్ మహాల్ (పూర్తి ఏర్ కండిషన్ హాల్) హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజు రెండు థియేటర్లలో 4 ఆటలు:
12-30, 3-30, 6-30 మరియు 9-30 గం॥
ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్ గలదు.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

రిపబ్లిక్ దినోత్సవం 1962 జనవరి 26 నాడు
ఉదయం 10-0 గం. బ్రహ్మాండమైన విడుదల

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రా వారి

పదండి ముందుకు

తా॥ జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, సి. ఎస్. ఆర్, జమున, జి. వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడిన విచిత్ర బాలుడు సురేష్,
(హైద్రాబాద్ నుండి)

దర్శకత్వం: వి. మధుసూదన్ రావు.
సంగీతం: కోదండపాణి.

నిర్మాత:- టి. కృష్ణమూర్తి బి. ఎ. బి. ఎల్.

లిరిక్స్:- సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, శ్రీ శ్రీ.

సంభాషణలు: జగ్గయ్య.
ప్లే బ్యాక్: మహమ్మద్ రఫీ, ఘంటసాల.

సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
లక్ష్మి వరంగల్. ప్రభాత్ (పూర్తిగా కొత్తగా చేయబడినది.) ఖమ్మం.

—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited ... Reddy M... Go... Printed and Published by N. Narotham ... Publications Ltd at ... Hyderabad AP

'ప్రగతిని గమనించి కాంగ్రెసును గెలిపించండి'

మారుతున్న దేశ స్వరూపాన్ని మభ్యపరిచే పార్టీల ప్రచారాలకు మోసపోవద్దని శ్రీ ఢేబర్ ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)
ఖమ్మం, జన 22

"గత పదిహేను సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా జరుగుతూన్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు నిశితముగా పరిశీలించితే భారత దేశం యెంత ముందంజ వేస్తున్నదో బోధపడగలదు. బ్రిటిష్ ప్రభుత్వకాలంలో సంవత్సరాల తరబడి సాధించజాలని కృషి అన్నిరంగాలలో దిగ్విజయోపేతంగా మనం సాధించుకొంటున్నాము. కన్నులుండి కూడా చూడలేని, చెవులుండికూడా వినలేని వట్టి మోస పూ పార్టీల దుష్ప్రచారాలను విశ్వసించక ప్రజలు స్వయముగా తమభవిష్యత్తును నిర్ణయించుకొని కాంగ్రెస్ సంస్థను సంపూర్ణంగా గెలిపించవలసిన అవసరం యెంతైనావుంది" అంటూ అఖిల భారత కాంగ్రెసు నాయకులు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఎన్నికల ప్రచార సందర్భంగా పర్యటిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించారు.

ఈ సమావేశం స్థానికవర్తక సంఘ భవనములో జరిగింది. సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ఢేబర్ దేశ ప్రగతిని గురించి వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు దేశంలో జరుగుతూన్న సంపూర్ణ ప్రగతి కార్యక్రమాలని ప్రజలవరకు అందజేయాలి. బాపూజీకాలములో బాలా పెద్దఎత్తున రాజకీయ విద్యాప్రచారము జరిగింది. తదనంతరం కొన్ని సంవత్సరాలుగా అనేక కారణాలవలన అది స్తంభించిపోయింది. ఇందుకు దేశంలో ప్రజానాయకులకు తీరికలేకపోవడం, దేశపునర్నిర్మాణకృషి ముఖ్య కారణాలు. గత 15 సంవత్సరాలలో మూడురకాలయినవిప్లవాల్ని సాధించాల్సివచ్చింది. ఒకటి రాజకీయ స్వాతంత్ర్యం రెండవది సాంఘిక స్వాతంత్ర్యం మూడు ఆర్థిక స్వాతంత్ర్యం. ఈ ప్రగతి విప్లవం ఎలా ఎప్పుడు సాధించబడాలన్నది. నిశ్చయముగా తెలిసినవారి సంఖ్య అరుదు. మనం భారీయెత్తునరాజకీయ విప్లవాన్ని చూశాం. తత్ఫలితముగా నేడు సామాన్య ప్రజలకుసయితము రాజ్యాంగం అంటే యేమిటో దాని నిర్మాణం, వ్యవహారం ఇత్యాదిఅంశాలకు సంబంధించిన ప్రాథమిక విజ్ఞానం యేర్పడింది.

పరోక్షజన ఓటింగు పద్ధతి ప్రవేశపెట్టి, ప్రతి ఐదు సంవత్సరాలకు ప్రజలవద్దకు వెళ్ళి ఓటు అడుగుతున్నాం. ఓటు ఎందుకు అడుగుతున్నామో వారికి తెలుసు. ఈరాజ్యాంగ నిర్మాణానికి ప్రాతిపదిక జ్ఞానేనని కూడా తెలుసు. జాగృతి పెరిగిన కొలదీ చలోచనా శక్తి పెరిగింది. అప్పుడు వ్యక్తులుచెప్పే మాటలపై విశ్వాసంపోయి చేస్తున్న పనిపట్ల ఆసక్తి పెరుగుతుంది. మనఅగ్రనాయకుల్లో రాజాజీ ఒకరు. వారి త్యాగాలు ఎవరిత్యాగాలకూ తీసిపోవు. అయినా వారిమాటలను నేడుఎవరూ చెవిబెట్టడం లేదు. కారణం పండిట్జీని విమర్శిస్తున్నారు. దేశ ప్రగతికి ఎవరు యే పరిస్థితుల్లో అవసరమో నిర్ణయించుకొని, వారిని అధికారంలోకి తెచ్చుకునే శక్తి ప్రజలకే వుంటుంది. ఉదాహరణకు బ్రిటన్‌లో 1945 యుద్ధానంతరం, చర్చిల్ సిదింపి. అట్లీని తమ నాయకునిగా అధికారంలోకి తెచ్చారు ప్రజలు. యుద్ధగతిని సమర్థవంతముగా నిర్వహించజాలిన చర్చిల్ శాంతి స్థాపనకు అనర్హుడయ్యాడు.

ఇదిలా వుండగా ఒకవైపు హిందూ ముస్లిం సమస్యలు, మైనార్టీ మహిళలు వీరి సమస్యలను దృష్టిలో వుంచుకొని, సామ్యవాద ప్రజాస్వామ్య పద్ధతిలో మన సమాజ నిర్మాణం చేసుకుంటున్నాము. ఇవి కాకుండా ఐయిటి అనేక రకాల సమస్యలను ఎదురుకొంటూ పురోగమిస్తున్నాం. ఒక్క బాక్రా నంగల్ డాం నిర్మాణానికే విపరీతమైన సిమెంటు ఖర్చు అవుతున్నది. నాగార్జునసాగరానికి ఎంతో ఖర్చుపెడుతున్నాం. వీటికి కావలసిన బ్రహ్మాండమైన సాంకేతిక పరికరాలు, ఉక్కు, ఇనుము అవసరం. వీటి ఉత్పత్తి మన దేశంలోనే జరుపుకొంటున్నాం. మన దేశ ప్రజలకు సరిపడ్డ వస్త్రాలను మనమే సర్దుదేసుకుంటున్నాం. లోగా 35 కోట్ల రూపాయల బట్ట దిగుమతి స్తంభించివిదేశాల్లోఅమిల్లులుకొన్నిటిని మూసివేసుకోవలసి వచ్చింది.

పారిశ్రామిక ముఖ్య కేంద్రమైన రాంచీలో 12 వేలమంది ఇంజనీర్లు 60 వేల మంది సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు స్వరాజ్యానికిపూర్వం 50 సంవత్సరాలలో ఎందరు ఇంజనీర్లు తయారయ్యారో. స్వరాజ్యానంతరం అందరు ఇంజనీర్‌లను తయారు చేసుకున్నాం. దుర్గాపూర్, భిలాయ్, రూర్ కేలా, సింద్రీ, చిత్తరంజన్ మొదలయిన కర్మాగారాలలో యెందరో ఎన్నోరకాల పనులు చేస్తున్నారు. భారతదేశ స్వరూపమే మారిపోతున్నది. అణుశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఈ అభివృద్ధి కృషి స్వరూపచిత్రం యథార్థానికి చాలా మంది ప్రజలకు తెలియదు. ఇతరపార్టీల వారు వీట్నిటినీ మృగ్యపరచి మోసగిస్తారు, చరిత్రలో ఇంతవరకూ ప్రజాస్వామ్యవద్ధతిలో ఏదేశంలో ఇలాంటి కృషిజరుగలేదు కమ్యూనిస్టుల బలం మన పరిశీలనా లోపం మీదనే ఆధారపడి ఉంది. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఎలా మనగలుగుతుందో అర్థము కాదు. ఆపార్టీ వ్యక్తులలో వారికువ్యక్తిగత ద్వేషం లేదు సిద్ధాంతాలపైఉంది.

మనదేశంలో కమ్యూనిస్టులు ఆదినుంచి జాతీయ వ్యతిరేక హింసా విధానాలను అనుసరిస్తూ వస్తూన్నారు. 1948సం॥ బ్రిటిష్ పరిపాలనా కాలములో సంభవించిన బెంగాల్ కరువులో 30 లక్షలమంది చనిపోతే కమ్యూనిస్టు ఆంగ్లేయుల్ని సమర్థించారు. దేశ స్వాతంత్ర్యానంతరం శాంతి అవసరమైన పరిస్థితిలో కమ్యూనిస్టులు రహస్య కూటాల్ని సిద్ధంచేసి హింసా ప్రవృత్తి నవలంబించారు వైనా దురాక్రమణను సమర్థిస్తున్నారు. వ్యక్తిగత కక్షలు, ద్వేషాలు వీరి ప్రాబల్యానికి ముఖ్యకారణం అని పేర్కొంటూ కాంగ్రెస్‌కు ప్రతిపక్షముగా నిలిచే సత్తాకూడా ఈ పార్టీకి లేదని శ్రీ ఢేబర్ పేర్కొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయానికి కృషి చేసి కార్యకర్తలు, ప్రజలు, అప్రమత్తంగా దేశశత్రువుల్ని పారద్రోలాలని శ్రీ ఢేబర్ విజ్ఞప్తి చేస్తూ తమ ప్రసంగం ముగించారు.

శ్రీ సిద్ధారెడ్డి కృతజ్ఞతలర్పించారు ఖమ్మంనుండి శ్రీ ఢేబర్, ఏనుకూరు, కొత్తగూడెం సభలలో పాల్గొని తిరుపూరు వెళ్ళారు.

న్యాయబద్ధమైన సహజీవనమే శాంతికి ఆధారం

కలకత్తాలో డాక్టర్ కిసింజర్ అభిభాషణ

కలకత్తా, జనవరి 22

వివాదంలో ఒకపక్షం అసలు మాట్లాడటానికి నిరాకరిస్తున్నప్పుడు శాంతియుత పరిష్కారాన్ని సాధించటం ఎట్లాగని గోవా విషయంలో ఇండియాకు ఎదురైన సమస్య-న్నివహకల్గించే సమస్యవంటిదే గత పదహారేళ్లనుంచి అమెరికాను వేధిస్తున్నది అని రాజకీయ శాస్త్రవేత్త, గ్రంథకర్త, ప్రెసిడెంటు కెనెడికి సలహాదారు అగు డాక్టర్ హెన్రీ కిసింజర్ నేడిక్కడ చెప్పారు.

"మనం ఓరిమితో ఉండటం నేర్చుకోవాలి. వివాదాలను నిదానముగా సర్దుబాటు చేసుకోవాలి" అన్నారాయన.

"సమస్యలను బలప్రయోగానికి దిగకుండా పరిష్కరించుకొనగలపద్ధతి మీద ఆధారపడిఉండే సహజీవన విధానాన్ని కనుగొనటంమీదనే ప్రపంచ శాంతి ఆధారపడి ఉంటుంది" అని శ్రీ కిసింజర్ ఇక్కడ వినయ్‌సర్కార్ సోషల్ సైన్సు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగిస్తూ చెప్పారు. "అయితే సహజీవనం అనేదానిని కమ్యూనిస్టుల అర్థంలో చూడకూడ"దన్నారాయన.

"కొత్త డిమాండ్లు చేయటానికి ఒత్తిళ్ళు చేయటానికి పాత నముగా" దానిని ఉపయోగించుకోరాదన్నారాయన.

ప్రపంచ యుద్ధానంతరం కమ్యూనిస్టులతో వ్యవహరించటాన్ని గురించి చెబుతూ, అమెరికా పశ్చాన నమ్మకం లేకపోవటం అనేసమస్యలేదని, అమెరికన్లకి తగాదాలంటే ప్రీతికాదని డాక్టర్ కిసింజర్ చెప్పారు.

1958 నాటికే అమెరికా ఎదురులేని బలసంపన్న రాజ్యంగా రూపొందినప్పటికీ నిజానికి కావాలనుకుంటే అమెరికా అప్పట్లోనే సైనికంగా విజయం సాధించగలిగిన స్థితిలో ఉన్నప్పటికీ ఓరిమితో ఉండటం అమెరికన్లు అలవర్చుకొన్నారని ఆయన అన్నారు.

"అణ్వాయుధబలం ఉన్నదిగదా అని అన్నిటినీ ఒక్క దెబ్బతో పరిష్కరించి వేయాలనుకొనటం విజ్ఞతకాదని మా నాయకులు గుర్తించారు. స్వేచ్ఛా సమాజాలుఉండి ప్రమాదానికి గురైనచోట వాటిని రక్షించటానికి, లేనిచోట వాటిని నెలకొల్పటానికి పని చేయుట మంచిదని భావించారు. సమస్యలను బలంద్వారా ప్రయోగించేపనికి అమెరికామాత్రం తనకుకాస్తైఎప్పుడూ పూనుకోదు. అయితే స్వాతంత్ర్యాని కెక్కడ ప్రమాదం ఏర్పడినా కాపాడటానికి మేము కృతనిశ్చయంతో ఉన్నాము. "స్వేచ్ఛా సమాజం అనేక విషయాలమీద రాజీ పడగలదు. కాని స్వేచ్ఛా విషయంలోమాత్రం రాజీ అంటూ ఉండజాలదు"అన్నారాయన.

డాక్టర్ కిసింజర్ ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, అంతర్జాతీయ పోలీసు దళాన్ని సృష్టించటాన్ని అమెరికా బలపరుస్తుందని అయితే "న్యాయం అంటే ప్రపంచం అంతటికీ ఒకే న్యాయాన్ని వర్తింపచేయాలి. అంతేగాని ఈ భాగంలో వలపతత్వం అనే ఒక్కదాని విషయంలోమాత్రమే అది వర్తించాలనటం చాలదు. అంగోలా విషయంలో ఉన్నంత శ్రద్ధ బెర్లిన్ విషయంలో కూడా ఉంటుందంటే అంతర్జాతీయ పోలీసుదళం తప్పకుండా సమర్థంగా పనిచేయగల్గి ఉంటుంది" అన్నారాయన.

ఒకప్పటి ఒంటిపాటు విధానాన్ని అమెరికా ఎట్లా విడనాడుకొని ప్రపంచంలో స్వాతంత్ర్య రక్షణకు బాధ్యతను పైన వేసుకొన్నదీ డాక్టర్ కిసింజర్ వివరించాడు. తటస్థ విధానంతో కూడా అమెరికా సర్దుబాటు చేసుకొన్నది. ఇతర దేశాలు తమ భద్రతకు పనికి వస్తుందనుకొంటున్న పథకం అమెరికా దానికి భిన్నమైనదని భావిస్తున్నట్లు అమెరికా గుర్తించింది. ఆ దేశాలు తటస్థంగానే ఉండాలని కోరవచ్చు.

మేము వారి తటస్థ విధానాన్ని మన్నిస్తున్నాము. మా బాధ్యతలను వారూ మన్నించాలి. కొన్ని దేశాల అవసరాలకు తటస్థ విధానం తగినదైతే మా దేశ అవసరాలకు బాధ్యతను స్వీకరించటం అవసరం" అన్నారు. డాక్టర్ కిసింజర్.

సాంకేతిక సమస్యలు ప్రపంచ సంక్షేమాన్ని నిరుపయోగం చేయకుండా చూచుకోవాలని ఆయన హెచ్చరిక చేశారు. దీర్ఘకాల దృష్టిలో యుద్ధానంతరకాలం, అనేక కొత్తదేశాల అవతరణతో ఉత్సాహభరితమైనది. స్వతంత్ర శక్తులను ఈ ప్రాంతాలలో పని చేయించే సమస్యలే నేటి చరిత్ర. వీటికివచ్చే పరిష్కారంమీదనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని ఆయన అన్నారు.

కాంగ్రెసు విజయమే వెనుకబడిన జాతుల రక్షణ

చింతపల్లి సభలో వివరణ

(మా విలేఖరి)
చింతపల్లి, జన 22

దేవరకొండ రిజర్వుడ్ నియోజకవర్గంలోని చింతపల్లిలో కాంగ్రెసుఎన్నికల సభ ఈనెల 20వ తేదీరాత్రి జరిగినది. సభకు దాదాపు 8 వేల మంది వచ్చారు. శ్రీ ముదిగొండ లక్ష్మయ్య మి రామస్వామి (శాలూకా కాంగ్రెస్ కార్యదర్శి), చింతపల్లి రమణయ్య, మల్లయ్య వేదికపై ఆశీనులయ్యారు.

దేవరకొండ నియోజకవర్గం చీఫ్ ఆర్గనైజర్ శ్రీ డి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో సుస్థిరప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పి అభివృద్ధిని సాధించడానికి కాంగ్రెసుసంస్థ ఒకటే తగినదనీ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ముదిగొండ లక్ష్మయ్యను బలపరచి వెనుకబడిన జాతులవారు సహాయం పొందగలరనీ విజ్ఞప్తిచేశారు.

శ్రీ ముదిగొండ లక్ష్మయ్య ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాలను విమర్శించారు. ప్రణాళికాబద్ధమయిన ఒక కార్యక్రమం గాని నిర్దిష్టమయిన కార్యక్రమంగాని నిర్దిష్టపార్టీ సిద్ధాంతాలుగాని స్వజాతివికాశంగాని లేని కమ్యూనిస్టుపార్టీని ప్రజలెందుకు గెలిపించాలని సూటిప్రశ్న వేశారు.

వీరవల్లిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

నల్లగొండ, జనవరి 22

ఈనెల 5 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు వ్యవసాయము, పశుసంవర్థకము సహకారము, పంచాయతి గ్రూపులో శిక్షణ గరుపుటకు భోనగిరి పంచాయతి సమితిలోని వీరవల్లి గ్రామములో మూడురోజులపాటు గ్రామ సహాయక శిక్షణా శిబిరమును నిర్వహించారు.

వివిధసంస్థలనుండి వచ్చిన 55 గ్రామ సహాయకులకు వ్యవసాయాభివృద్ధి, పశుగణాభివృద్ధి, చిన్నతరహా నీటి పారుదలలో శిక్షణ ఇవ్వబడినది.

పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ టి. వెంకట్రామిరెడ్డి శిక్షణాశిబిరమునకు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లాకు అభివృద్ధి అధికారి శ్రీ వి. లక్ష్మారెడ్డి పంచవర్ష ప్రణాళికలు, పంచాయత్‌రాజ్‌ల లక్ష్యాలను శిక్షకులకు వివరించారు.

సాంఘిక విద్యా నిర్వాహకుడు శ్రీ వెంకటరెడ్డి, శిక్షణాశిబిరముయొక్క లక్ష్యాలను బోధించారు.——

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, జనవరి 22	
ప్రారంభము	84—24
ముగింపు	84—24

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యానికి వ్యతిరేకంగా తేబడిన అభ్యంతరాలకు జవాబు చెప్పడానికి యీ నియోజకవర్గాలలోని కొందరు అభ్యర్థులు కొంత వ్యవధికోరడంవల్ల యీ వాయిదా అవసరమైంది.

కేంద్ర రక్షణమంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రిలో అలహాబాద్ నుండి పోటీ చేయదలిచిన స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ భోలానాథ్ శ్రీవాస్తవ సరైన ధరావతు డబ్బు కట్టనందున, స్వతంత్ర అభ్యర్థి శ్రీ వాయక్ రాం సరైన గడువులో పత్రాలు దాఖలు చేయనందున అనర్హులు కావడంతో ఇక పోటీకి శ్రీ రాంగోపాల్ సనద్ (జనసంఘ), శ్రీ ముబారక్ మజ్దూర్ (స్వ) నిలిచారు.

—...

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, జనవరి 22

బంగారం 10 గ్రాం	118-50
ఆర్నోక్ చిప్ ,,	118-25
నవరత్న	97-00
వెండి (1కిలో గాంధర)	211-00
చిల్లర (10 గాంధర)	2-12

ఆలిండియాస్కూల్ క్రికెట్ టోర్నమెంట్స్

హైద్రాబాద్, జనవరి 22

ఆలిండియా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్సు మూడుదినాల సెమిఫైనల్స్ మొదటి దినం ఆట అంతానికి నేడు తూర్పు మండలంజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ కష్టానికి 43 పరుగులు చేసింది. అంతకు మునుపు దక్షిణ మండలంజట్టు టీ సమయము అనంతరము 15 నిమిషాలకు మొదటి ఇన్నింగ్స్‌లో 188పరుగులకు అందరూ ఔటయ్యారు.

స్కోరు వివరాలు ఇవి:

దక్షిణ మండలం మొదటి ఇన్నింగ్స్ 188.

థామస్, సేన్‌బోస్ 7, అరుణాచలం, ముఖర్జీ 36, బషీర్, సీల్, జెనా 36; సలీం రన్‌ఔట్ 40; విజయకుమార్, జెనా 27; జహీదలీఖాన్, జెనా 12; ఖుమ్మత్, సీల్ 19; ఆరిఫ్ అజీజ్, జెనా 0; సత్వందర్ సింగ్ రన్‌ఔట్ 2; హుస్సేన్, జనా 1; మసూ ఆద్దీన్ నాటౌట్ 2; ఇతరులు 7 వికెట్ పతనాలు: 1/20, 2/52, 3/112, 4/144, 5/151, 6/175, 7/180. బౌలింగ్ వివరాలు: రషీద్ 4-0-22-0, బోస్ 6-2-22-1, ముఖర్జీ 7-2-26-1, సీల్ 31-13-56-1, జెనా 26-10-56-5, రాయ్ 1-0-1-0.

తూర్పు మండలం మొదటిఇన్నింగ్స్ 43 ముఖర్జీ, సలీం 27; ఖారలీ బ్యాటింగ్ 18; బాజ్‌బరావు బ్యాటింగు; తదితరులు 8. వికెట్ పతనం 1/43. బౌలింగ్ వివరాలు: విజయకుమార్ 8-1-7-0, మసూఉద్దీన్ 5-1-18-0, జహీద్ 6-4-6-0, ఆరిఫ్ అజీజ్ 8-0-5-0, సత్వందర్ సింగ్ 4-1-4-0, సలీం 1-1-01.

మధ్యమండలం వర్సెస్ పశ్చిమ మండలం

ఆలిండియా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్స్ సెమిఫైనల్స్ రెండో దినము ఆట అంతానికి మధ్యమండలం జట్టు నేడుమొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది. అంతకు మునుపు. పశ్చిమమండలం జట్టు మొదటి ఇన్నింగ్సులో 498 పరుగులకు అందరూ ఔటయ్యారు.

స్కోరు వివరాలు ఇవి:

పశ్చిమ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్ 498. భట్, అమీర్ 181; పటేల్, కమల్, అమీర్ 0; మంకడ్, బిలాల్ 90; బందివదేకర్ రన్‌ఔట్ 20; పరీఖ్ నాటౌట్ 112; తల్లేకర్, బాలాల్, అమీర్ 6; లింగన్‌కర్; అమీర్ 5: హిడా, అమీర్ 18, అజీజ్ మహ్మద్, ఆలం, తారిఫ్ 28 లోకండే, బిలార్, అమీర్ 5. అంతని అమీర్ 8; తదితరులు 35. వికెట్ల పతనాలు: 1/1, 2/161, 3/192, 4/362, 5/380, 6/397, 7/430, 8/478, 9/489, 10/498. బౌలింగ్ వివరాలు: అమీర్ ఖాన్ 8-6-158-7, సురేష్ 16-3-60-0, జలీల్ ఖాన్ 14-0-89-0, మహ్మద్ తారిఫ్ 15-2-50-1 జోషి 10-1-28-0, బిలాల్ మహ్మద్ 14-1-57-1. అలంఖాన్ 7-0-88-0, పటేల్ 18-6-93-0, ఖలీద్ 2-0-6-0, సామీం 1-0-1-0.

మధ్యమండలంజట్టు మొదటి ఇన్నింగ్స్ 91.

కమల్ అహ్మద్, మంకడ్ 5. సమీం, హిడా, వైణికర్ 8; ఆలంరనేట్ 0; పటేల్, మంకడ్, వైగిన్‌కర్ 19; అమీర్, పటేల్, లోకండే, 24; జలీల్, అంతని, పటేల్ 5; తారిఫ్ బ్యాటింగ్ 14; బిలాల్ బ్యాటింగ్, 1, తదితరులు 5. వికెట్ల పతనాలు: 1/5, 2/6, 3/30, 4/55, 5/69, 6/79. బౌలింగ్ వివరాలు, హిడా 4-1-11-0, మంకడ్ 6-3-6-1, అజీజ్ 8-1-18-1, భట్ 2-0-6-0, వైగింకర్ 11-3-25-2, లోకండే 9-6-10-1, పర్ఖ్ 4 0-4-0, పటేల్ 6-33-6-1.

ఏజెంట్లు త్వరపడండి!!!

చిరకాలంనుంచి మీరు వేచియున్న

'ఆంధ్రరత్న'

(తెలుగు దినపత్రిక)

మేనేజింగ్ ఎడిటర్: శ్రీ చింతలపాటి ప్రసాదమూర్తిరాజు. ఎడిటర్:- మోచర్ల కృష్ణమూర్తి

ఈ నెల 26 వ తేది, రిపబ్లిక్ దినం నుంచి వెలువడుతున్నది.

రోజూ 4 పేజీలు — 5 నయాపైసలు
ఆదివారం 8 పేజీలు — 10 నయాపైసలు

చందా వివరాలు	ప్రకటన రేట్లు
సంవత్సరం రు: 24-00	క్యాబినెట్ కాలం
6 నెలలు రు. 12-25	అంగుళం రు. 4-00
3 నెలలు రు. 6-50	కాంట్రాక్టు కాలం
1 నెల రు. 2-25	అంగుళం రు. 3-00.

వివరాలకు:
మేనేజరు
'ఆంధ్రరత్న'
తిలక్ రోడ్డు, పోస్టుబాక్సు నెం. 159.
హైద్రాబాద్-1.

21 అమూల్యమైన ఉచిత బహుమానములు

ఎగ్జిబిషన్ లోని మా స్టాలు యందు ప్రతి రు. 5/- లు విలువగల సర్ సిల్క్ ఫాబ్రిక్స్ మీద ఒక ఉచిత బహుమాన కూపన్ యివ్వబడును.

తరుణము పోగొట్టుకొనవద్దు- మీ అదృష్టమును పరీక్షించుకోండి
మొదటి బహుమానము:- జావా 50 సి. సి. స్కూటర్
రెండవ బహుమానము:- కుట్టుమిషన్.
ఇంకా చాల యితర బహుమతులు.

రుంగ్టు అండ్ కంపెని

ఏజెంట్లు:- సర్ సిల్క్ లిమిటెడ్

(A. A)

ప్రకటన

మా ప్రథమ వార్షికోత్సవ మరియు రిపబ్లిక్ దినమహోత్సవ సందర్భమున మాచే తీసుకొనబడిన ఉలెన్ అండ్ సిల్క్ రుమ్సుల మీద 26-1-1962 తేదీన మాత్రము 50% ప్రత్యేక రిబేట్ యివ్వబడునని తెలుపుటకు సంతసించుచున్నాము.

సిటీ గార్మెంట్స్

ఎలెక్ట్రిక్ డ్రైక్లీనర్స్ అండ్ డైయర్స్

బ్రిందావన్ భవనము, ఆబిడ్స్ సర్కిల్, హైదరాబాద్. యల్. బి. సి. భవనము ఎదుట, బషీర్‌బాగ్, హైదరాబాద్.

జనరల్ ఎన్నికల సందర్భమున

నేడు సా॥ 6-30 గం॥ సిటీకాలేజీ ఆటస్థలము నందు

(ఘాన్సీబజార్, హైద్రాబాద్) హైద్రాబాద్ సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యమున బహిరంగ సమావేశము నిర్వహించబడుచున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ

(నేషనల్ ఇంటిగ్రేషన్ కమిటీ అధ్యక్షురాలు, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు) ఉపన్యసించెదరు.

శ్రీ ఎం. పళ్ళంరాజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షత వహించెదరు. మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు కూడ ఉపన్యసించెదరు.

అందరూ సమావేశమునకు దయచేయగలరు.

[Bahar]

26-1-62 శుక్రవారం సా॥ 2-30 కు
గొప్ప విడుదల

ఉజ్వల పౌరాణిక గాథా చిత్రం.
శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములుగల వినోదరస చిత్రం.

భాస్కర్ ప్రొడక్షన్స్

మోహినీ రుక్మాంగద

(ఏకాదశీ మాహాత్మ్యం) (తెలుగు)

తా: జమున, బాలయ్య, రేలంగి, సూర్యకాంతం, బాలసరస్వతి, కాంతారావు కృష్ణకుమారి, మిక్కిలినేని.

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు.
సంగీతం: ఘంటసాల.

ఒకే పర్యాయం

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
మరియు
రాజరాజేశ్వరి వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మం

—ఈస్టిండియా విడుదల.